బోల సమర్త

12557

రతిరాజు

రచయిత:—

మల్లాది

ప్రకాశకులు

పసుపులేటి బాపరాజు

బుక్సెల్లర్సు అండ్ పబ్లిషర్సు

రాజమండ్రి

19944

కాపీరైటు రిజర్వుడు] [వెల **0-8-0**

ఒక్క మాట:—

కోటివిద్యలూ కూటికొరకే అన్నసామెత ఏనాడు ఎవరు పలికారో తెలియదు కాని అది యెంతో అనుభవంమీద వెల్లడించిందిమాత్రం సత్యం—

ఏమంటారా:—

ప్రపంచం ఎల్లా మారిందంటే పొట్ట జరక్కపోతే ఏదో ఓవేషం వెయ్యడం—దానికి తగిన హంగులన్నీ సంపాదించడం—వేశాల మీద బడడం—ప్రజల్ని మోసగించి డబ్బు గుంజుకోడం—ఇదీ—

చూడండి:—

అయినింటో పుట్టాడు— ఆకతాయులా తిరిగాడు— చదువు సంధ్య లబ్బలేదు— మూడుముళ్ళూ పడ్డాయి— సంసారం నెత్తిన పడింది— ఓపూటుంటే రెండోపూట పస్తు— చూశాడు చూశాడు— పెద్దయెత్తేశాడు— లోకంకళ్లో దుమ్ముకొట్టి పెళ్ళాం పిల్లల్ని పోషిస్తున్నాడు—

సబబే అనండి:—

దానికిమాత్రం మంచిచెడ్డలు లుండద్దూ?

మీరే గ్రహిస్తారు—

చదవండి—

*
* *

రచయిత

౧

'పీరాస్వామీ! ఏమిటోయి ప్రోగ్రాం ఇవ్వేళ'

'ఏదో నువ్వే వెయ్యాలి'

'ఏం వెయ్యను— ఎక్కడా ఏదీ అంకలేదు'

'ఎప్పుడూ యింతే— శుష్కప్రియాలూ— శూన్యహస్తాలూ'

'ఏం జెయ్యమన్నావు— ఎంత ట్రై చేసానో నీకేం తెలుస్తుంది'

'ఏం ట్రై చేశావో— వారంరోజుల్నుంచి నేనే తంటాలు పడుతున్నాగందా?'

'నిజమే! నీకన్న ఎక్కువ యిదిపడుతున్నాను— ఎక్కడికెళ్ళినా చుక్కెదురే'

'చుక్కెదురుగాకపోతే నీ వల్లేవౌతుంది?'

'ఇప్పుడు నాపని ఆలాగే ఉంది'

'ఒకప్పు డింతకన్న ఎక్కువగా అఘోరించిం దేమిటి?'

'ఎప్పుడూ యిల్లాగే ఉంటుందా?'

'ఎందుకుండదూ— చవురు ఖాళ్ళు'

'దెప్పకోయి— చూస్తోవుందు నాతడాఖా— ఉం దుం డెంతపన్ను పడుతుందో'

'ఎప్పుడో పడితే ఏం లాభం— ఇవ్వేళ చేతిలో ఏగాణి లేదు'

'ఏంజెయ్యమన్నావు— అన్నిచోట్లా అరువెట్టాను'

'ఈపూటకెక్కడో ఓచోట మగ్గంబగ్గు— రేపటిమాట చూసుకుందాం'

'ఎక్కడొగ్గనూ — మాయింటోదాన్ని తన్నినా ఏగాణూడి పళ్ళేదు'

'నేను పదికొట్లు సవిరించినా— చిల్లిగవ్వ పలకలేదు'

'ఆచార్లూ! ఇద్యోల నావల్లంగాదు — ఎవరితో వారిదే యిద్యోల!'

'వీరేశూ— నేనెంత తాగుబోతునైనా— నీచాటునుండిగౌరవంగా రోజులు గెంటోస్తున్నాను. ఇవ్వేళ అదోమోస్తరుగాఉంది — పడాలి తొందరగా శాస్త్ర కూస్తా'

'దానికేం దారగుపించడంలేదు'

'నువ్వు తలచుకున్నావంటే ఏదోవేస్తావుటంచనా'

'నన్ను శ్రేస్తున్నావుగాని ఏం లాభంలేదు'

'మహల్లాగా'

'ఈయోలకుండలేవేటి?'

'ఉండలేను. నీకాళ్ళట్టుకుంటాను— మాటదక్కించుకుందీ పూటకి'

'ఈపూటకి మాటదక్కించుకుంటే— రేపు మళ్ళీసిద్ధం'

'ఇవాల్లావుండదు మనవని'

'ఏం— ఏదేనాఛాన్సు కొట్టావా?'

'ఈవేళో గొప్పబైరాగి చేయిచూసి చెప్పాడు— గొప్పఛాన్సే తగులుతుందిట'

'బైరాగోడా?'

'అలా తీసెయకు— మాయిళ్ళవక్కనందరికీ చెప్పాడు— తెల్ల పోయారు'

'డబ్బు లాగుతానికి— మాయముండాకొడుకులుమాయమాటలు చెపతారు'

'ఎవరిదగ్గిరా కానుచ్చుగోలేదు'

'ఇవ్వందే మెలాపుచ్చుకుంటాడు?'

'ఈస్తావన్నారు— గురువాజ్ఞ లేదన్నాడు'

'నువ్వేం యిస్తానన్నావ్?'

'నాదగ్గరేం లేదని అతడేచెప్పాడు– నేనేమిస్తాను'

'ఇంకేంచెప్పాడేంటి నీకు?'

'ఏమైనా చెప్పాడు– అల్లాజరిగితే–కోట్లో పాగావేశేసన్నమాటే'

'అదేంటో వినిపిద్దూ?'

'ఖలాసాగా కూచుని చెప్పాలి– కడుపులో కాలుతోంది– పడాలి'

'కూడు దినరాదూ?'

'నీకూ నాకూ కూడుతింటే కడుపునిండుతుందా?'

'సారా యేనుగోవాలికామోను'

'అదిపడితే కాలిమీద కాలేసుక్కూచ్చుని చెపితే– దంగై పోతావు'

'అయితేపద–'

అంటూ వీరాస్వామి– దోవతీసాడు సారాకొట్టుకి. అతనివెనకాల బడ్డాడు సూరాచార్లు.

ఇద్దరూ సారాకొట్టులోకెళ్ళారు– ఆకొట్టు యజమాని వీరాస్వామిని చూడ్డంతోటే మండిపడుతూ—

'ఏమోయి! ఎన్నాళ్ళని అరువుతాగడం'

'భీమయ్యగారూ! మీరల్లాగంటే మాబోటాళ్ళం ఎల్లాబతకటం'

'పదిరూపాయిలకి పైగాయివ్వాలి– ఎన్నాళ్ళని'

'ఎల్లుండిపొద్దున్నదాకా వూరుకోబాబూ– అణాపైసలతో యిచ్చేస్తాను'

'చూద్దాం– నీనిజాయితీ'

'నిజాయితీఅంటే ఈ రాసామిదే అనుకోవూ?'

'సరే– ఆవేళబాకీ చీదాగా యివ్వకపోతే పక్కలిరగదన్నడమే'

'అంతే'

'వెళ్ళిరా—ఎల్లుండి డబ్బులేకుండా రాకు'

'మరిప్పుడు?'

'ఇప్పుడు డబ్బు తెచ్చావా?'

'డబ్బుంటే బొడ్డుకొంగు దులిపేద్దును'

'ఇహ నీకరువివ్వను— అదిచ్చి మళ్ళీపాడుకో'

'ఇచ్చేస్తానయ్యా— ఎల్లుండిపొద్దున్నదాకా ఆగితే డబ్బు కొల్లలు'

'ఆవేళ డబ్బు దిట్టంగావుంటుంది కాబట్టి దిట్టంగాతాగు'

'మరీయేల బాగాతగిలించాలి'

'నాకక్కడ అరువిస్తారా? డబ్బు కక్కమంటారు'

'సకేవయ్యా— బాగ్గడించావు'

'అన్నీ యిలాటిపస్తులేఅయితే గడించినట్లే'

'అన్నరోజుకి నాలుగురోజు లాలస్యమైంది— అంతేకదూ'

'నిన్న నాలుగురోజులుకాదు— నాల్గునిమిషాలుకాదు— ఒక్క నిమిషం ఆగరు'

'ఉందికనక'

'ఎక్కణ్ణించొస్తుంది'

'రోజుకి రెండొందలమ్మకం'

'అందులో అరువో'

'అరువెంత— పదిరూపాయిలుంటుందేమో?'

'వచ్చేలాభమెంత'

'అంతా లాభమే'

'నువ్వనుకుంటున్నావు'

'సరేగాని రెండ్రాము లొయ్యండి'

'ఒకటి చాలదూ?'

'ఈకంసాలి శనిగాడొద్దునాకు'

'మళ్ళా పెద్దింటో పుట్టాడు— ఇదేం పోయికాలం'

'అలువస్తాడు—ఒదులుద్దా?'

'మీాయిద్దరికీనేస్తం ఎల్లాకుదిరింది?'

'ఇక్కడే—'

'సరే— ఇవేళకో పడుకొందుమ్ముర్వావళా అవుతుంది— ఎల్లుం డివ్వాలి సుమా'

అని యిద్దరికీ చెరో డ్రామ్ యిచ్చాడు. రెండునిమిషాల్లో పీల్చేశారు. కొట్టువిదిలి బైటకొచ్చారు. తందనాలాడుతో— ఓఅరుగుమీాద కూచున్నారు. సూరాచార్లు నిషాతో— వూగిసలాడుతూ—

'ఈరేళూ— భీమయ్యకి మంచిటోకరాయిచ్చావు'

'ఎలాగా యెయ్యకపోతేఎల్లా—పీక్కుతినేశావు'

'మాటదక్కించుకున్నావు—ఎలుగెలిగితే నిన్ను మరిచిపోతానా?'

'ఆఎలుగేంటో కూంత చెపుదూ'

'ఇనెహా! ఇను—ఆడుచెప్పాడుగదా— నాకు రెండేళ్ళుపోతే గొప్పయోగం పడద్దట—దేశాలన్నీ తిరుగుతానుట—గొప్ప గారవం— డబ్బా—అన్నీ వుంటాయంట—గొప్పవెలుగు వెలుగుతానుట—'

'జౌనుగానీ—అప్పుడు నేకనుపిస్తానా?'

'అదేవిటి? నువు నాకూడానేవుంటావు?'

'నీకూడానే—బేష్—వహ్వా'

'నాతోపాటు నువ్వూ—హాయిగావుంటావు'

'పొంగిపోకు—బైరాగా డూసులికి'

'మనకియోగం పడుతుంది'

'ఆడుచెప్పడవ్వూసరే—నువ్వు నమ్మడవ్వూసరే—నేనూకట్టడంసరే'

'నువ్వనేదేమిటి?'

'అదంతా మాయ—కల్ల'

'ఎప్పటికీ కాదు'

'అయితీరుతుంది'

'చెయి తెగ్గోయించుకుంటా అల్లాజరిగితే'

'జరక్కపోతే—వీకొక్కసేసుకుంటాను'

'ఎఱ్ఱినాగమ్మా — మామాచదువుకొన్న గొప్పోళ్ళకేగార్నం లేదు—నీకెల్లాగోయి'

'ఆళ్ళకర్మం—నాకొస్తుంది'

'తాగుమోతాడి గ్గార్నంఏంటి?'

'అప్పుడు తాగుతానా—తాగను—దజ్జాగా — కాలుమీద కాలేసికూర్చుని—'

'నీమొహం— తిండికేళ్ళైందిపో'

'పోతానులే—నువ్వఘోరించు'

'నాకేం అగోరించేదాకా—బైరాగాసానులు తినైతే నువ్వే అగోరిస్తావ్'

'ఎప్పుడూ ఉత్తవికావు'

'ఆడిదంతా డాబుసరి'

'సీదో'

'నాదా— దజ్జా— నే తాగానింత— నీకు పోయించాను'

'ఎదవపోతలే— అప్పురూపాయి— ఓహ్రిమ్'

'అదే లేకేడిశావ్'

'ఏడిశానంటే పళ్ళురాల్తాయ్'

'ఊడగొట్రా పళ్ళు నీయబ్బసిగదరగ'

'ఊడగొట్టానంటే ఇశ్వబ్బామ్మడిదెబ్బ'

'చచ్చుసన్నాసీ! ఈరాసామి కంసాలాడిచేత దెబ్బతింటాడా?'

'కంసాలాడనకు— ఇశ్వబ్రామ్మడను'

'విశ్వబ్రాహ్మణుడు కాదు—నీయెదు'

'ఏమిటా పొగరుమోత్తనం'

'పొగరు నీదా—నాదా'

'నాదేరా పొగరు—భంచోత్'

'రెక్కలిరగ దంతాను'

'ఈరాసామిగాడు నన్ను కొట్టబలెకడవే'

'దద్దమ్మా—నోరుమూసుకో'

'నేమూసుకోన్రా—గాడ్ది'

'గాడిదిన్రా—నోరుముయ్యి'

అని కాలిచెప్పుతో రెండుదవళ్ళమీద వాయించాడు. సూరాచార్లు తాగుడుమైకంమీద వీరాస్వామితో కలబడ్డాడు. ఇద్దరూ కొట్టుకుంటున్నారు. వీరాస్వామి ఆచార్లునికిందపడేసి గుద్దుతున్నాడు. ముక్కుంటా- నోటంటా- నెత్తురొస్తోంది. ఆదారంటపోయే మనుష్యులిద్దర్నీ విడిపించాలని విశ్వప్రయత్నంచేసారు. వీరాస్వామి కొంచెం వినేమార్గంలోవున్నా ఆచార్లు వినేట్టులేదు. ఒళ్ళంతారక్తం కాలువలుకట్టినా యింకా వీరాస్వామిమీదకి దూకుతున్నాడు.

పదిమందీ పోగయ్యేరు. అందులో మంచిబలంకల ఓమనిషి— మీరుపోట్లాట మానతారా? ఇద్దర్నీ తన్నమన్నారా అంటూ విడదీసి నుంచోబెట్టాడు. ఆచార్లు వొగురుస్తున్నాడు. పెద్దమనిషి- మీయిద్దరికీ దెబ్బలాటెందుకొచ్చిందనడిగాడు వీరాస్వామిని.

'ఈడు కంసాలాడుండి. నారాయణాచార్లు కొడుకు. గంటగంటకే తాగుతాడండి.

అనిచెప్పుతూంటే సూరాచార్లు—

'వీడు భటాచోర్— పుండాకోర్— తాగుమోతు— దొంగ— రౌడీ— కేడీ— అని పళ్లుబిగించి వీరాస్వామిమీదికి దూకబోయాడు.

వాడు కస్సుర్రజేసి 'ఈమాటు దెబ్బకి చంపేస్తా చూడండి. నేనూరుకొన్న కొద్దీ పేల్తున్నాడు. శనిగాడల్లా నేనెక్కడకో పోతూంటే గతిలేదు. ఓ డ్రాం పోయించమన్నాడండి. దిట్టంగా పోయించాను. మత్తెక్కి దెబ్బలాటకి డీకొన్నాడండి.

అని చెప్పగా ఆపెద్దమనిషి అంతేనా ఆనాళ్లా అనడిగాడు

'దాదుబాజీ నేతాగనండి, అదుగదుక్కీ తాగుతాడు. ఈడు నాకి సారాపోయించాడంటే మీరునమ్మ్మారా'

'ఇయ్యాలేకాదండి ఎల్లనేగాణి లేకుండా ఒస్తాడండి. సారోసారో అని కూకుంటే అదేపోయిందని రోజూ పోయిస్తానండి.

అన్నాడు పీరాస్వామి-

'నేతాగుతానంటే నువ్వుచూశావురా ఫూండానోరా'

అంటూ ఆచార్లు మళ్ళీ పీరాస్వామిమీద కురుకుతే పీకవుల్లు కసి నాలుగ్గుంజులు గుంజాడువాడు. దాంతో సొమ్మసిల్లి పడిపోయాడాచార్లు. ఆపెద్దమనిషి పీరాస్వామిని కూకలేసి అవతలికి గెంటేశాడు.

ఆచార్లుని మొహంమీద నీళ్ళు చల్లించి తెప్పరిల్లజేశాడా పెద్దమనిషి. మళ్ళీలేచి ఆచార్లు ఆ మాదర్చోదేడీ?

అంటూ గిరగిర తిరుగుతూ కనపడితే తినేస్తా, మింగేస్తా, నాతడాకాచూపిస్తా అనిపేల్తున్నాడు.

ఆపెద్దమనిషి చావడానికి సిద్ధమయ్యావు. నువ్వువాణ్ణింజేస్తావు అంటూ రెక్కలుగా ముడిచిపట్టుకొని తాగలేదంటావు, తాగనంటావు, ఇదంతా ఏమిటి? నువ్వు విశ్వబ్రాహ్మడవుకదా తాగచ్చునా? అందులో నారాయణాచార్లు కొడుకివి. మీతండ్రిపేరు చెరపడానికి పుట్టావు. నడు ఇంటికినడు.

అని గెంటుకుంటూ నడివీధిలోకి తీసుకొచ్చి- నెమ్మదిగా ఇంటికి పొమ్మని సాగనంపి తనదారిని పోయాడు. మరియునిమిషాలకి క్రమంగా

ఆచార్లుకి మైకం వొదిలింది. అప్పటికిల్లు చేరుకున్నాడు. ఇంటోవాళ్ళు రక్తంతో తడిసిన అతనిబట్టలూ— ఆమసిపివాలకం చూసి— సంగతంతా తెలుసుకున్నారు. తండ్రి ఆచార్లని నానాబూతులూ తిట్టి యింటోంచి పొమ్మన్నాడు. అంతా అసహ్యించుకున్నారు.

ఆచార్లు నాగుకు మైకం వదలగానే ఏం జరిగిందో— అనుకుంటూ ఆబట్టలు తీసేసి మంచిబట్టలేసుకుని వీరాస్వామిని వెతుక్కుంటూ వెళ్ళాడు. ఎక్కడా కనపడక ఇంటికి చేరుకున్నాడు. ఒళ్ళంతానొప్పులు— మంచాన బడ్డాడు

వీరాస్వామి పోట్లాట చాలించుకుని నెమ్మదిగా యింటికిచేరుకున్నాడు. ఆ[illegible]మ్మేశాను చచ్చాడో. బతికాడో?

అనుకుంటూ తిండితిని పడుకున్నాడు.

తాగినవాళ్ళగతింతేగాదూ!!!

౨

నెల్లూరుజిల్లాలో పేరుమోసిన నారాయణాచార్లనే కంసాలువున్నాడు. ఆతడు కళలన్నిటిలో అందెవేసినచెయ్యి. పైగా నీతినియమాలూ, నిష్టాకలవాడు. కందుకూరనే గ్రామంలో కాపరం. బ్రతుకంతా నెల్లూర్లోనూ, ఆచుట్టుపట్లానూ. జిల్లాలో పేరుమోసిన రెడ్డయిళ్ళల్లో ఏవస్తువు చేసినా— అతనిదే బేరం. ఏకార్యక్రమాలొచ్చినా వేలకువేలిచ్చేవారు వస్తువులు చెయ్యడానికి. నమ్మకస్తుడని— దగాకోరుకాడని— నికార్సని— ప్రతిష్ఠసంపాయించాడు. తోటివాళ్ళల్లో గొప్పవాడనిపించుకున్నాడు. బాగా ఆర్జించాడు. అతనికొడుకే సూరాచార్లు. లేకలేక పుట్టాడు. గారాబంగా పెరిగాడు— తండ్రి యెంతవిశ్వప్రయత్నం చేసినా అక్షరం ముక్కబ్బలేదు సరిగదా— సుత్తైనా చేతబట్టడం చేతకాలేదు.

తండ్రి సదాయింటిపట్టునుండకుండా తిరగడం — క్రిందపనిజేసే వాళ్ళమాట లెక్కచెయ్యకపోవడం— ఆకతాయిలా తిరగడం— అలవాటయిపోయింది. ఇలాంటి సమయంలో తండ్రి ఓకులస్థుడికి— ఓవ్యవహారంలో— ఆపదకడ్డుపడి తన ఆస్తిఅంతా హామీయిచ్చాడు— అది గందరగోళంలో పడుతుందని తెలుసుకొన్న నారాయణాచార్లు— దీపం వుండగానే యిల్లుసర్దుకొంటే మంచిదని— కొడుక్కి పదహారోయేటే పెళ్ళిచేసాడు.

అబ్బాయి పుట్టిన వేళావిశేషంచేత— ఆవ్యవహారంలో ఆస్తంతా సర్వనాశనమయింది— గౌరవం గంగపాలయింది. పేరుప్రతిష్ఠలు మాసిపోయాయి. ఒక్కమూతిచూడ్డంలేదు. పూర్వం ఇతన్ని ఆదరించే రెడ్లంతా ముఖంచాటేశారు. నమ్మకం నట్టేటకలిసింది.

అతనుచేసిన పాపకార్యం ఏమీలేదు. స్నేహితుడు— బంధువు— కులంవాడూఅని ఆపదకడ్డుపడితే— గొంతుకోసేసింది. అది అతని తప్పా— అతడు మునపటి నారాయణాచార్లే— లోకంఅతన్ని ఇప్పుడలా ఎందుకు చూడాలి— వెనక వేనకువేలు బంగారంకోసి వస్తువులుచెయ్యమని యిచ్చేరెడ్లు— ముక్కుపుడక చేయడానికైనా బంగారంకోసకూడా యివ్వడానికి సాహసించడంలేదు.

ప్రపంచంఅంతే— డబ్బు— డబ్బుతోనే— మర్యాద— గౌరవం— దర్జా— షోకూ— దిబ్బా— దిరుగుడం— మట్టీ— మశానం— అన్నీ వస్తాయి. ఆచార్లు నమ్మకద్రోహమైన పనేమీచెయ్యలేదు. లోకమే అతన్ని అలామార్చింది. దానికి గౌరవమర్యాదలు తెలియవనే అనుకోవాలి.

ఇక నేమీదిక్కులేక ఆచార్లు నింపాదిగా— ఇదివరకుఇంట్లోనే— స్నానంఅనీ— సంధ్యావందనంఅనీ— దేవతార్చనసీ— దేవుళ్ళాడేనిష్ఠని వీధినపడేశాడు. పొద్దున్నే లేవడం— స్నానం చెయ్యడం— నాలుగుమూడు

ఘంటలుజపం— విభూతిపెండికట్టూ— గంధ్యాలు తెల్లగ తోపడం— కుడి చేతులోవోర్ఝూరీ— పైనవోపాతపురాణపు శాలువా— మెళ్ళో రుద్రాక్షులు— ఎడంచేతిలో బజార్లో అచ్చువేసి అమ్మే తప్పులుతడక సంధ్యావందనంపుస్తకం— దేవతార్చనవిధి— ముకుందమాల స్తోత్రానుక్రమణిక— భగవద్గీత— ఈపుస్తకాలకట్ట—

కనపడిన ప్రతివాడికీ అడక్కుండానే జ్యోతిషంచెప్పడం— నిజాని కతనికి తెలిసింది జ్యోతిషంలో నవగ్రహాలూ— పన్నెండురాసులూ— కాస్తదిరీసువేసుకున్నవాడు కనబడితే— నమస్కారం పెట్టడం.

ఇంకా బాగానేర్చింది బ్రాహ్మల్నితిట్టడం— బ్రాహ్మలు మాకన్న ఎక్కువకాదు. వారేం పూడబొడిచెయ్యలేదు— మాకూ వేదశాస్త్రాధ్యయనాలకిహక్కుంది. అంచేత పురోహిత్యం మేము చేయించగలం. రమ్మనండి ఏబ్రాహ్మడొస్తాడో— మొన్న డిప్యూటీకలెక్టరు నాయుడుగారింటో శాంతిచేయించడానికి నన్నే పిలిచారు. పోలీసుసూపరెంటుగారింటో పెళ్ళి నేనే చేయించాను. వారు అసలైన శిష్టకరణాలు.

అని డబ్బా వాయించుకుంటూ— తెలివితక్కువవాడెవడేనా కనిపిస్తే— వాడికి ఉన్నవీ— లేనివీ— ఏవోచెప్పి రూపాయో. అర్థోలాగడం. దానిమీదే జీవనం. ఇటు కావిడిమోసేవాళ్ళు మొదలు— అటు పెద్ద భాగ్యవంతులైన శూద్రులయిళ్ళకెళ్ళి— నాచేత చేయించుకోండి— బ్రాహ్మడెందుకు— ఏవిస్తే అదేపుచ్చుకుంటానని ప్రచారం— ఏదోమారుమూలోకచోట. తద్దినం పెట్టించి యెల్లాగయితేనేమి. అడ్డెడో. కుంచెడో బియ్యం లాక్కొచ్చేవాడు.

ఇతనివేషభాషలుచూసి. కులస్థులు కొందరు హేళనచెయ్యడం. మరికొందరు. అసహ్యించుకోడం. వేరేకొందరు బ్రహ్మరథంపట్టడం. ఇలా నడుస్తోంది. బ్రహ్మరథం పట్టినవాళ్ళదగ్గిర యిలా కోతలుకోసే వాడు.

'మన కులస్థుల యిళ్ళకి బ్రాహ్మణ్ణి దేనికీ పిలవద్దు. మనమే అన్నికర్మలూ చేయించుకోవాలి. వాళ్ళకన్న మనం తక్కువవాళ్ళం గాదు. మనవారందరూ నిష్ఠ, నియమం నేర్చుకోడమే కాకుండా, వేదాలు, శాస్త్రాలూ చదవాలి.

అంటూ యింటింటికీ వెళ్ళి బాకాఖానీవేస్తే, అందులో తెలివి తక్కువవాళ్ళు తలకాయలూపేవారు. వాకట్లో కెడితే ఏతోటకూరగ కాడో, ఓపండో, ఫలమో చేతిలోపెట్టి కానో, అర్ధణో దక్షిణిచ్చే వారు. ఒకపూటుంటే ఓపూటకు లేని అవస్థవచ్చింది. ముసలితనంకూడా దగ్గిరపడుతోంది. కష్టజీవనంచేస్తున్నాడు.

ఇహా కొడుక్కైతే పాఠమన్నే లేదివుంటే యింతచల్ది మెక్కెయ్యడం ఊరిమీదకెళ్ళి షికార్లు. పైగా యీ ఊరిమీదకేవో దెబ్బలాటలు తేవడం ఇంటిపట్టునుండకపోవడం, పెద్దాళ్ళు కూకలేస్తే తిరగబడ్డం, ఎలానేర్చుకున్నాడో సారా తాగడం అలవాటయింది నింపాదిగా పెళ్ళాంమెళ్ళో వున్న పుస్తెకూడా పట్టుకుపోయాడు అలాంటివేమూలకీ——

కొడుకుప్రవర్తనలు తండ్రికి మంటోయింది. పైగా పెళ్ళానికీ వీడికీకూడా కూడెట్టాలి. ముసలాడు ఎక్కణ్నుంచి తెస్తాడు. అక్కడికీ ఏవోకొట్టుకొస్తూనే వుంటాడు.

సూరాచార్లుకీమధ్య వీరాస్వామనే శూద్రుడితో స్నేహంకలిసింది. అప్పట్నుంచీ తాగుడు మరీఎక్కువైంది. ఇలాంటివి దాగుతాయా తండ్రికి తెలిసి మందలించాడు. అయినామానలేదు. ఆతాగుడుమైకంలోనే తనకి లేదనగానే సారాకొట్టుకి తీసికెళ్ళి యజమానిచేత చివాట్లు తిని సారాపోయించిన వీరాస్వామితోనే అకారణంగా దెబ్బలాడి తన్నులు తిని చావసిద్ధము యింటికొచ్చాడు. మంచంపట్టాడు.

మరిరెండు మాసాలకి నారాయణాచార్లు ఈలోకంవిడిచిపెట్టేశాడు. కాని వెళ్ళేటప్పుడు జారీచెంబు, రుద్రాక్షలు, పుస్తకాలకట్ట,

ఇక్కడే వదిలేసాడు. ఇప్పుడు సూరాచార్లుకి మిలిగిన పిత్రార్జితమల్లా అదే.

వీరాస్వామిచేత దెబ్బలుతిని మంచానబడి నెలగ్గాని తేరుకోలేదు సూరాచార్లు. ఈ నెలదినములూ అతని కనుతీనమూ- మన మేలువంటి యింటో పుట్టాము ఆ వీరాస్వామిగాడితో స్నేహమూ— త్రాగుడూ— నా తండ్రి ఎటువంటి మర్యాద సంపాయించాడు. ఛీ! ఛీ! ఇహ నా వీరాస్వామిగాడి ముఖంగాని, సారాకొట్టు ముఖంగాని చూడకూడదు

త్రాగుడువ్యసనం చేతనేగదా యిద్దరం అంత స్నేహంగా వుండే వాళ్ళం దెబ్బలాడుకున్నాం— వీరాస్వామి చెప్పేదంతా నా విషయంలో— ఎప్పుడడిగితే అప్పుడే అరువో సరువో పెట్టి సారాపోయిస్తేవాడు. నేనంటే పడిచచ్చేవాడు— అతడికి బుద్ధి తెలియలేదు. నాకూ అంతే— దానిలో వుంది ఆ మహత్యంతా— ఈ త్రాగుడువల్ల జమీందార్లే దివాలాలు తీస్తుంటే— నాబోటివాళ్లాయి లెక్కేపటి?

అది ఏమి కలు కొరుక్కుని తినేస్తుందిట. తెలుసుండీన్నీ నేనా మరలవాటు చేసుకున్నాను. బుద్ధొచ్చింది— త్రాగేవాణ్ణిచూస్తే స్నేహితులు, బంధువులు, పెళ్ళాంపిల్లలు అంతా అసహ్యించుకుంటారు. తాగడంవంటి గొప్పతప్పు ప్రపంచంలో ఇక నేంలేదు.

అని యిక తాగకూడదని ఎన్నో ఒట్లు వేసికొని నిగ్రహశక్తి సంపాదింప నిశ్చయం చేసుకున్నాడు. దాంతో కొంచెం మనిషి మంచితోవని బడ్డాడు. పాపం ఇంతట్లోకే పాపిష్టివం తండ్రిని మింగేశాడు ఇదివరకి ఏదోవేళకి కొంపకిచేరి— ఆ ముసలాడు తెచ్చిన మృష్టాన్నమో— గంజో— కలో— ఏదో తిని తిరిగేవాడు.

తండ్రికి ఉత్తరక్రియలు చెయ్యడానికి పగాణిలేదు. ఎల్లాగో పది మందినీ ఆశ్రయించి గెంటేశాడు. ఇప్పుడు సంసారభారం నెత్తినపడింది. తన పొట్ట కాకుండా— భార్యని— ఇద్దరిపిల్లల్ని— తల్లిని పోషించాలి.

పంద్రైవమాలను అహోరాత్రాలు కూచుని ఒంటరిగా ఆలోచన్లు చేసాడు. దేవుడేదారీ చూపెట్టలేదు.

నాలుగురోజుల్నుంచి యింట్లో గిద్దెడు నూకలులేవు. అంతా పస్తే. ఎక్కడికెళ్ళి యేవిధంగా సంపాయించడమో ఏమీతోచలేదు. నాతండ్రి ఉన్నఆస్తంతా పోయినా సంసారం ఎలాగీదుకొచ్చేవాడా అని దీర్ఘాలోచన చెయ్యగా— జారీచెంబు, రుద్రాక్షలు, పాతశాలువా, పుస్తకాలకట్టా, అతనియెదట ప్రత్యక్షమయ్యాయి.

ఏమనుకున్నాడో— అదివరకుండే క్రాపింగ్ గొరిగించి పిలక పెట్టాడు. విభూతిపి డీకట్లు బాగా దట్టించాడు. తండ్రివేసినట్టుగానే వేషం వేసి నారాయణాచార్లు పోయినట్లు తెలియనివాళ్ళకి అతడేఅని తోచేటట్టుగా నడిచేవాడు_ అంగలుఅలాగేవేస్తూ బయలుదేరేడు.

తండ్రికి శాస్త్రకూస్త్ర నోట్లోముక్కవుంది ఇదసలేవిశానీపద్దు. ఏమీలేదు తన్నిశాస్త్ర పరకాయించి చూచినవాడితో పెద్దకబుర్లుచెప్పడం. ఎక్కడేనా ఏదేనాకార్యం జరుగుతోందంటే అక్కడ కూచుని వాళ్ళిచ్చింది తెచ్చుకోడం, యింటిదగ్గిర తీరుబాటుసమయంలో అచ్చుపుస్తకాలకట్టలిప్పి నాలుగుపేజీలు తిరగెయ్యడం, ఎక్కడేనా పెళ్ళి మొదలయిన బాజాలు వినిపిస్తే శాలువావేసుకు పరుగు- ఇలాగెంటేస్తున్నాడు రోజులూ—

ఎన్నిచేస్తేనేమిటి ఒక్కపూటక్కనా చాలడంలేదు ఆదాయం. నుత్తిపట్టుగుందామా అంటే శ్రుతిమించిపోయింది. అదిలాభంలేదు. చూశాడు—చూశాడు ఓనాటిరాత్రి బాగా ఆలోచించి ఇహానిక్కడుంటే పొట్టగడవదనీ, దూరంగా పోవాలని నిశ్చయించుకొని యెక్కడికో ప్రయాణి కెళ్ళి నాలుగురోజుల్లో వస్తానని ఉడాయించాడు. ఇప్పటికి పదిమాసాలయింది. అతీలేదు గతీలేదు.

ఆ సంసారం ఎంత కల్లోలంగా వుంటుందో ఆలోచించండి. ఒకతె కన్నతల్లి, వేరొకతే అగ్నిసాక్షిగా పెళ్ళాడిన భార్య. ఇద్దరు కసుగందులు. వాళ్ళ యిక్కట్లు దేవునకే యెఱుక.

3

'లచ్చనా—సూరాచార్లు కాన్పడరా—ఎక్కడానూ'

'ఏమోరా—సీమయ్య కొల్లగ్గా నివాసిస్తున్నాడేమో?'

'అహా—అక్కడాకిప్పుడేనా—రాడంలేదంట'

'ఎక్కడికిపోయాడో'

'తండ్రి పోయాడు—తల్లీ భార్యా పిల్లలూ ఇక్కడే వున్నారు'

'నీకెలా తెలుసు?'

'అళ్ళమ్మ నెఱుగుదును. మా అత్తయ్య యిల్లుకాదూ. ఎప్పుడేనా ఎళ్ళే వాళ్ళింటికి—నాగ్గసపించింది. గొల్లుమందివాళ్ళేదని. చెప్పకుండా పోయాట్ట.'

'పోసిద్దూ. శనాదిలింగీ'

'ఒదలడాసింకేగాని చిట్టచివరోనాడు చితక్కొట్టేనా?'

'ఎందుకు?'

'ఏదో తాగుడు మైకంలో కొట్టుకున్నాము'

'బాగా కొట్టావా?'

'నెత్తూరు వరదలైంది'

'తప్పుకాదంట్రా అది'

'అతడివిషయంలో తప్పుకాదు'

'కారణం'

'అతాత్తుగా యిరుచుకొని నామీదపడ్డాడు మత్తులో'

'అయితేమాత్రం'

'ఎందుకొట్టానా అని పస్తాయించాను తర్వాత'

'ఇప్పుడేమనుకుంటే ఏలాభంగాని, అలాపోదావా?'

'ఎక్కడికి?'

'భీమయ్యకొట్టుకి'

'నీకింకా తెలవదుకాబోలు. ఆరుమాసాల్నించి నేనావైపుకే పోవడం మానేశాను'

'మరిప్పుడెక్కడ?'

'ఎక్కడాలేదు. తాగడమే మానేశాను'

'ఎవణ్ణమ్మతావ్రా'

'నమ్మితేనమ్ము. లేకపోతేలేదు'

'ఈమాటెక్కడేనా కనిపిస్తే'

'సారాకొట్టుదగ్గిర కాదు. అక్కడనీకనుపించినా కాలిజోడుతీసు కొట్టు'

'నిజమేనా?'

'భగవంతుడుసాక్షిగా'

'భీమయ్య నిన్ను మెచ్చుకుంటాడ్లే'

'ఆడిమెప్పుముండిరి. ఎవడిక్కావాలిప్పుడాడిమెప్పు'

'మొన్ననిగాదు. నాడబ్బు అణాపైసలతో యిచ్చేశాడు. మరారావడంలేదు. ఇంకెక్కడికేనా పోతున్నాడేమోఅన్నాడు'

'నేనూళ్ళోవుంటేగా'

'ఎక్కడికెళ్ళావు?'

'పటోమతోయిందిరా. ఉన్నన్నాళ్ళూ యింటోదాన్ని తన్నేవోణ్ణి'

'ఎందుకూ?'

'డబ్బుకోసం. తాగడానికిలేకపోతే'

'అదెక్కణ్ణించి తెచ్చిస్తుంది'

'అలాగేయిచ్చేది పాపం. నాన్నగారింటిక తన్నేవాణ్ణి ఇప్పుడేను స్తున్నాను. ఆయిల్లాలినుసురుపెట్టానని ఇష్టం యెగిరిపోయింది'

'మరే—జబ్బేమి లేదంట'

'ఏమీలేదు. రాత్రిబేరం. పొద్దున్నేచావు ఇంటికాదలేను. నాకోసం కొట్టుకుంట్లాడిపోయిందంట. అదిపోయినకాడనుంచి నేనిక్కడ లేను'

'అవును. కనిపించడంలేదేమా అనుకున్నోణ్ణి'

'ఆడదిలేనోడు బట్టలోడమురా? అందులో మాయిల్లాల్ని. మా మునిల్లాంలో ఇకనైనా తాగొద్దన్నానని చెప్పమందంట'

'సత్తెకాలంమనిషి'

'అంతే. ఏం తెలియదు. తనపనేంటో—తానేంటో'

'నువ్వేడిపించేశావాయిల్లోల్ని'

'నిజమేరా. ఇప్పుడేడుస్తున్నా. ఆయిసారంచేసే దేశాలు దిరుగుతున్నా'

'ఏపట్నాలుచూశావు?'

'ఒహాటేంటి తిరపతిఏడుకొండలోణ్ణి, అలివేలిమంగమ్మని—మరి గంటె నెల్లూరురంగనాయకుల్ని, కంచికామాక్షిని, తెగతిరిగేశాను'

'అంత ఎక్కవుట్టిందోటారి?'

'ఎక్కేంటి. ఇంకాతిరుగుతా. పోతానేరిపుమాపిటికి'

'తిరగడానికి డబ్బో'

'డబ్బుకావడమతుందేంటి? నాకు డబ్బెందుకు?

'రైలుఖర్చు—తిండిఖర్చు—ఫలారాలకి—ఎప్పుడేనా ముందు ఖర్చు—ఎన్నుండాలి'

'ఒరేయి! ఇంటిదిగుటుక్కు మందంటే మళ్ళీ ఆడదానిమొహం చూస్తే దేవుడితోడు. ఇహచూడు—దానికేగాణక్కల్లేదు. రైలు ఖర్చంటావా. దర్జాగా ఎక్కెయ్యడమే'

‘దింపెయ్యరా పిక్కంటు లేకపోతే’

‘పిక్కంటేటి నీమొహం. టిక్కట్టనా’

‘అదేలే. నోరుతిరగదు’

‘దింపేస్తే దిగేస్తాను, మనికోచోట వెగాలనుంటేగా ఎక్కడ బడితే అక్కడేదిగెయ్యడం. కులాసాగావుండడం. ఇంకోరైలెక్కడం ఇంతే’

‘అదల్లాకలిసొస్తే తిండో’

‘ఎవడోవోడగిపిస్తే ఏదో ఆడికోకొట్టియ్యడం’

‘ఎన్నాళ్ళని’

‘ఏడుమాసాల్టిరుక్కొచ్చాను నాంచేతుల్లో పగాస్తేదు’

‘తమాషాగావుందే’

‘తమాషాలాగే అవుపిస్తుంది’

‘చెన్నపట్టం వెళ్ళావా?’

‘ఒక్కపాలికాదు’

‘అబ్బా! గొప్పపట్నమంటారు’

‘గొప్పదేమనకి. అక్కడాళ్ళకి ఎల్లాటూగే అగ’

‘రేవురాత్రిటు పయాణం’

‘ఇటు. ఉత్తరానికి’

‘సూర్యుడు పొడిచేవేపుకా’

‘ఇదిరా వుత్తరం’

‘సరే. ఇటే గొప్పూళ్ళున్నాయి’

‘ఒకటా–రెండా–వందలు–వేలు’

‘ముందేవ్వూరు తగులుద్ది?’

‘వాల్తేరు–విశాగపట్నం’

'నాకు చాలావింతగావుందిరా. డబ్బులేకుండానే తిరుగుతున్నావంటే'

'ఔను. దానికదే దేవుడిదయవల్ల. వస్తోంది–పోతోంది'

'దేశంకానిదేశం. మనజనమూ మనభాషా మనపలుకూ కట్టవే'

'ఏమో! ఇంతవరకు నేను టిక్కట్టులేండా రైలెక్కలేదు. ఎక్కడా నన్నెవరూ దింపలేదు. ఒక్కపూట పస్తుండలేదు. 50 దేవుళ్ళని చూశాను'

'అదృష్టం నీదిరా?'

'నాదేమిటి. ఎవడికైనా అంతే తెగించినోడికి'

'నాబోటిగాడికేదీ లేదు'

'లేదనుకుంటే లేనేలేదు. వుందనుకుంటే వుంది'

'నాక్కూడా దోవచూపిద్దూ'

'చూపేదేమిటి. ధైర్యంగా బయలుదేరడమే'

'ఎలా పిల్లా జల్లా'

'ఆళ్ళకర్మం ఆళ్ళది. కాని నువ్వు రాదలచుకుంటే ముందు తాగడం మానెయ్యాలి. అనుకుంటే ఒక్క రోజుగాదే ఒక్క గడియగాదే ఒక్క నిమిషంకూడా జరగదు పయాణంముందుకి'

'వదిలేస్తానా?'

'వదిలేస్తానంటేకాదు. రామాయణం నెత్తిమీదెట్టుకొని పమాణం చెయ్యాలి'

'అంతేకాదు. అగ్గిలోదూకమంటే దూకుతా'

'సరే. అలాయితే రేపుమాపిటికి రడీగావుండు'

'ఏవేం తెచ్చుకోవాలో కూడా చెప్పు'

'పెద్దహడావిడి యేం చెయ్యొద్దు'

'రెండుగుడ్డలేనా వొద్దా?'

'ఏం వొద్దూ—కట్టుబట్టలు—పై బట్ట—ఓలాల్చి—అంతే'

'చలేస్తే కప్పుకోవడానికి—తడుమోతుకే గుడ్డైనా వొద్దా?'

'ఏమీ వద్దు'

'ఎలా'

'ఎలాగేమిటి? నీకు రావాలనుంటే — అలాగే రావాలి. ఎక్కడేది కావాలంటే అదే వస్తుంది'

'చేతిలో ఎఱ్ఱనేగాణి లేకుండా పయాణం ఎల్లారా?'

'ఉంటే పట్టిగెళ్ళొచ్చు. లేకపోతే యెక్కణ్నుంచి తెస్తావు?'

'నువ్వు చెప్పేది నాకేలాగో వుంది'

'సందేహాలెట్టుకుంటే నువ్వు రానూ లేవు. నాతో వుండనూ లేవు'

'రావాలనే వుంది'

'పీకలాట మనిషివి. తెగింపులేదు. ధైర్యం వుండాలి ఇలాటి వాటికి'

'ధైర్యంగానే వుంది'

'మాటిమాటికీ యింటిధ్యాస్నం వుండకూడదు'

'మళ్ళీ ఎన్నాళ్ళకి రావడం?'

'మళ్ళామళ్ళా రావడానికెడుతున్నామా? ఈతనువులు. దేశయాత్రిలోనే ఏబగవంతుడెదుటో తేల్లాకాలి. అలాటిజ్ఞానం వుంటే నేరా'

'అలా చెప్పు. రేపుమాపిటికే బయదెల్లాలా? నాలుగురోజులుండిపోతేం'

'నువ్వలాటియిది పెట్టుకోనిరావద్దు'

'ఏవైనా సరే రేపుమాపిటికి సిద్ధం'

'నువ్వు వేరేనాతో చెప్పక్కర్లేదు. పదిగంటల్కి రైలుకాదకొచ్చెయ్యి. నీకిదే చెవుతున్నాను. నువ్వు మధ్యస్రోవలో తాగుడు మాటెత్తినా—నకిలీవం జేసీనా— తెల్లారేసరికి నేమాయమైపోతాను'

'ఇప్పుడే ప్రయాణం చేస్తున్నాను. ఇక రాగుడుమూట తలపెడితే అమ్మతోడు'

'బుద్ధి కుదిరిందా?'

'ఆహా!'

'అయితే జ్ఞానం తెచ్చుకొని నే చెప్పినట్టు బయలుదేరు. నేస్తంగా తిరుగుదాం'

'సరే. రేపుమాపిటికి రైలుకాడ కలుస్తాను'

అని లచ్చన్న తనదారిని పోయాడు.

వీరాస్వామి యిప్పుడు వెనకటివీరాస్వామి కాడు. ఎంతసేపూ దైవభక్తి—దేవతల్ని దర్శించడం—పూజలూ—పుణ్యస్నానాలు—పెద్దలతో జ్ఞానులతో—యోగులతో—సన్యాసులతో—సహవాసం—వేదాంతగోష్ఠి—ఇవే ఎంతసేపూను. అతనికా వూళ్ళో పూరికొంపవుంది. దాన్ని మూడొందలకమ్మాడు. ముసలితల్లివుంది. ఆడబ్బుతో ఆమెను పోషించమని సర్వానికిమారేసని ముసలమ్మని డబ్బుతో సహా వాళ్ళకప్పజెప్పాలని వచ్చాడు. ఇదితప్పితే అతనికేమీ పీకులాటలేని ప్రపంచంలో. యథేచ్ఛగా తిరగచ్చు.

మర్నాడు పొద్దుకుంకకుండానే వచ్చినపని సవరించాడు. అక్కడే భోజనంచేసాడు. రాత్రి 9 గంటలకి బయలుదేరి రైలుదగ్గిరకొచ్చి లచ్చన్నరాకకోసం ఎదురుచూస్తున్నాడు.

పదిగంటలుకావచ్చింది. రైలుకింక అరగంటకంటె ఎక్కువ టయములేదు. లచ్చన్నజాడలేదు. అప్పటికప్పుడే ఆ రైలెక్కే ప్రయాణీకులంతా ప్లాటుఫారంమీదికొచ్చారు. వీరాస్వామికూడా ప్లాటుఫారంమీదకొచ్చి ఓపక్కగా రైలుగట్టువంచన ఒంటరిగాకూర్చుని—

ఈసన్యాసి యిన్నికబుర్లూచెప్పి ఎగేసాడు. సంసారంవదిలిపెట్టి రావడమంటే మాటలా. సంసారం మహాసాగరం అన్నారు పెద్దలు.

అది నరకకూపంలాంటిది. బయటికి రానీయదు. పెద్దలజ్ఞానబోధ కొంత కాలంవిని అనుభవానికొస్తేగాని మనసుకట్టుబడదు. అణ్ణుంటున్నాను నేనో—ఆరేడుమాసాల్నుంచి పెద్దలసేవ చేస్తున్నాను. ముసలితల్లి గుండెల్లో మెదలడం మాన్లేదు. అందుకేగదావచ్చాను. ఆడిప్రాసెత్త కూడదు.

అని లేచి ఓసారి రెండుచేతులూ వెనక్కువిరిచి ముందుకువంగి జంబుజగన్నాథా అన్నాడు. అంతట్లోకే వీరాస్వామీ అని కేకలేస్తూ లచ్చన్న ఓమూలనించొచ్చి కలిసాడు. రైలింకా రావడంలేదు. ఇద్దరూ కలిసి ప్లాటుఫారంచివరకొచ్చారు. టికెట్టుచ్చుకున్నవా అంటాడు లచ్చన్న. రైలుముందోయంటాడు వీరాస్వామి. కళ్ళు తేలేస్తున్నాడు లచ్చన్న.

అంతట్లోకే ప్రళయకాల మేఘగర్జల్ను చేస్తూ తప్పుకోండి—రండి—ఖాళీచేసాను అంటూ రివ్వున వచ్చేసిందిరైలు. ముందు వీరాస్వామి. ఆవెనుక లచ్చన్న ఒకేపెట్టెలోనే యెక్కారు. మరిపదినిమిషాల్లో పోదాం పదండి అని రైలు బయులుదేరింది.

లచ్చన్న వీరాస్వాములు ఆరైల్లోకూర్చుని ఊసులుచెప్పుకుంటున్నారు. లచ్చన్నగుండెలు కొట్టుకుంటున్నాయి. వీరాస్వామి ఏవోభక్తి సంబంధమైన కబుర్లుచెపుతున్నాడు. రైలు శరవేగంతో పొద్దుపొడవకుండా వాల్తేరుచేరింది. ప్రయాణీకులు ఎక్కుతున్నారు—దిగుతున్నారు—మనవాళ్ళిద్దరూమాత్రం కదల్లేదు — ఆరైలెంతవరకెడుతుందో అంతవరకూ పోతారుకాబోలు.

'గవరయ్యా! నిన్నొచ్చిన స్వామివారిని చూశావా?'

'ఎవరాయన?'

'నేనెరగా విభూతి పతేమాగారని ఊరంతా గొప్పగా చెప్పుకుం టున్నారు'

'ఏమని చెప్పుకుంటున్నారు?'

'ఒక తాయెత్తే—గ్రహబాధ వదలగొట్టడంలో గొప్ప చెయ్యిట'

'గ్రహబాధలంటూ ఒకటుంటేగాను ఈయన వదలగొట్టడానికి?'

'ఏమిటోయి — అలా మాట్లాడతావ్. మా యింటిపక్కని ఓ కోమట్లమ్మాయుంది. వాళ్ళింటో రోజూ విచిత్రపనులే జరుగుతాయి. చూడ్డానికి చెప్పడానికీ ఆశ్చర్యంగా వుంటుంది. అదేమిటంటావు?'

'గ్రహబాధనుకో—పూనకాలనుకో అను'

'అదేమిటో నాకు తెలియదు కానూ—నేనుస్వయంగా చూశాను. ఓనాడు రాత్రి ఇంటో బట్టలన్నీ పెట్టెల్లో వుండగా తగలబడడం'

'అయితే కావచ్చు. ఎవరేనా అంటిస్తే తగలడతాయి'

'వాళ్ళింటో వాళ్ళంటించరుగదా! పైవాళ్ళకెల్లా సాధ్యమౌతుంది?'

'నీపిచ్చిగాని యీ రెండు తెగల్లోనూ—ఏదో ఒక తెగ ఈపనిచేసి ఉండాలి'

'అంతేనంటావా?'

'ఆహా!'

'మరైతే యింటిమీద రాళ్ళు వర్షంగా కురుస్తాయి'

'విసిరితేసరి'

'వాటంతటవే పడవుగదా!'

'ఎందుకు పడతాయి?'

'దెయ్యం విసురుతోందని వాళ్ళంటారు'

'సర్వాబద్ధం'

'ఇంకా తోటల్లో పిల్లలు మాయమవడం'

'దాచేస్తారి'

'నీదంతా విపరీతవాదన'

'నేచెప్పేదంతా యథార్థం'

'ఇంకా స్వామివారిమహాత్మ్యం చెప్తావినూ'

'కానియ్యి'

'ముఖం చూసేమనుష్యుల్తోటే అన్నిసంగతులూ చెప్పడం'

'ఇదోకడాబు'

'ఎలా చెప్పగలుగుతాడు?'

'ఏవో కొన్ని కబుర్లునేర్చివుంటారటువంటివాళ్ళు. ఇలాంటి మాటలు గుంగుబాలానేసరికి ఎదటిమనిషి మనసులో ఏవో నాలుగో—మూడో సంబంధించివుంటాయి'

'అంతమాత్రంచేతనే'

'చెప్పేదంతావినూ. సాధారణంగా యిటువంటి వాళ్ళదగ్గిరికి మనస్సు చికాకుగావుండేవాళ్ళే ఎక్కువమంది వెడతారు. ఏవో వ్యవహారప్పు చిక్కుల్లో ఏవో వుంటాయి. ఆడుపిల్లకేపలుకుల్లో రెండు మూడు తనకిసంబంధించేటప్పటికి ఒడలు తెలియని సంతోషంతో ఈమనిషే చెప్పేస్తాడు. వాళ్ళుచూపితే పుచ్చుకుపోయేరకం— తలవెంట్రుకవాసి వెళ్ళినమనిషి జారిస్తే—దానిపట్టి ఏమగంతవేసి మాటలుగాపెంచి చెప్పేస్తారు. ఇదీతంతు'

'అదేమోగాని 20 రోజుల్నుంచి చూస్తున్నాను. జనంతీర్థప్రజల్లా వెళ్ళడం రావడంతో వసారాడుక్కీ అందుమాటలే—ఆడాళ్ళే కాదు.మగాళ్ళే

కాదు—పెద్దలేకాదు—చిన్నలేకాదు—బ్రాహ్మలేకాదు—శూద్రులేకాదు — చూడశక్యంకాదు'

'వేలంవెర్రి'

'ఓమాటు పోయొద్దాంగాకూడదూ?'

'ఏమోయి దామోదరం ఇల్లాంటిచోటికి తగినంత నిదర్శనంవుంటేనేగాని నేనెప్పుడూరాను. వెళ్ళావా దానంతుకనుక్కోవాలి'

'అలాగేచెయ్యొచ్చు పోదాంపద'

'అదికాదు గాని ఓపనిచెయ్యి. నువ్వువెళ్ళి అక్కడిసంగతులు విశేషాలు—వింతలు — స్వాములవారిపేరు — హావభావాలంతా చూసిరా. నెమ్మదిమీద వెడదాం మళ్ళోలాఅనుకోకు'

'అక్కడికనే బయలుదేరాను. వెళ్ళొస్తా—రేపీపాటికేవేళ కలుస్తా నిన్ను' అంటూ దామోదరం ఆసన్యాసి దర్శనానికి మహాప్రవాహంలా పోయేజనంతో కలసిపోయాడు. గవర్రయ్య తనమిత్రుడి అమాయకత్వానికి లోలోపల నవ్వుకుంటూ యింటికెళ్ళిపోయాడు.

సూరాచార్లు యిప్పటికి యింటినుంచి వెళ్ళిపోయి సంవత్సరన్నర యింది. అతని భార్యాబిడ్డలు, తల్లి, అన్నానికి బట్టకి మొహంవాచి— భాగ్యవంతుల యిళ్ళల్లో యేవోపనులుచేసుకు పొట్టగడుపుకుంటున్నారు. అతనితల్లి కొడుకుమీద ఆశవొదులుకుంది. భార్యభర్త యిహ యింటికి రావడం కలలోవార్తని లోలోపలనే విచారంఅణచిపెట్టి, ఆపిల్లల్నిద్దర్నీ పెంచుకొస్తోంది. కాని ఆమెనుమాత్రం ఎవరేనా మొగుడిసంగతడుగుతే నాకేమాత్రం యింటికెప్పటికేనావచ్చి తీరుతారని నమ్మకవుందనిచెప్పేది.

ఇలావుండగా ఒకనాడు తలవనితలంపుగా ఆచార్యులు భార్యపేర ఒకవుత్తరంవచ్చింది. ఆమె బాగా చదువుకున్నదాడంచేత, తానే ఆ వుత్తరం చదువుకుని అత్తగారికి చదివి వినిపించడంకోసం దాచింది. ముసలామె ఎక్కడకోవెళ్ళింది. రెక్కాడితేగాని డొక్కాడదుగా, పొద్దుకూ

కుతుండగా యింటికొచ్చింది. అత్తగార్ని చూడ్డంతోటే కోడలు ఎగిరి గంతేసి, ఒక్క అంగలో ఎక్కడో దాచినఉత్తరం తెచ్చి చదివివినిపిస్తూంది.

తల్లిగారికి నమస్కారములు:—

నేను నాలుగురోజుల్లో వస్తానని యిల్లువిడిచిపెట్టివచ్చి యిప్పటికి సుమారు 18 మాసాలయింది. నేను మీఉపవాసాలు చూడలేక, పిల్లల ఆకలిబాధ చూడలేక, మనస్సువాడై పోయి, ఏమీతోచక వచ్చేసాను. ఎక్కడెక్కడో తిరిగిప్పటికి శ్రీకాకుళం చేరుకున్నాను నేనేమిచేస్తున్నానో ఎలాసంచరిస్తున్నానో, అదంతా మీరెవ్వరికీ హాకవు చెయ్యవద్దు మీకు ఎప్పుడుడబ్బు-ఖర్చుగా ఏమికావలెనో యీకిందవ్రాసిన అడ్రసుకు వ్రాస్తే పంపిస్తాను. ప్రతినెల 1 వ తారీఖునకు 200 మనియార్డరుచేస్తాను మీరు చాలా చిక్కులుపడుతూంటారని 500 ఓకపార్సెల్లోపెట్టి ఇన్సూర్డుగా పంపించాను. అదిమీరుతీసుకొని ఖర్చుపెట్టుకొని హాయిగా వుండవలెను. పిల్లలను జాగ్రత్తగా పెంచవలెను. నేనెప్పుడువస్తానో చెప్పలేను మీరు దేనికీ చిక్కుపడవద్దు. నాకోసం బెంగపడవద్దు. నేను హాయిగావున్నాను. మీరుకూడా అలాగేవుండండి ఎప్పుడేదికావలసినా వ్రాస్తే వెంటనేపంపిస్తాను. నాలుగురోజుల్లో పదిచీరలు, పిల్లలకు గుడ్డలు, పదిజామాగ్గు దుప్పట్లు అన్నీ రైలుపార్శిలుగా పంపుతాను. ఓకాగితము మీకువస్తుంది. దానికేమీ డబ్బుకట్టక్కరలేదు. ఆకాగితంతీసుకొని స్టేషనుకెడితే పార్శిలు మీకిస్తారు. ఇంతేసంగతులు. ఉత్తరములు ఇతరులకు చూపవద్దు. ఇతరులచేత నాకుత్తరములు వ్రాయించవద్దు. మీకోడలినే వ్రాయమను. పిల్లలక్షేమం ఎప్పటికప్పుడు తెల్పవలెను. ఇక్కడ నాపేరు యతిరాజు అంటారు. ఆపేరుతోనే మీరుత్తరం వ్రాయాలి

సూ రా చా ర్లు

చిరునామా:—

కం దు ల గ ణ నా థం,
యతిరాజస్వామిశిష్యుడు,
శ్రీ కా కు ళం

ఆ తల్లి కొడుకు వ్రాసిన ఉత్తరం కోడలు చదువుతూంటే విని కొంతసేపు కన్నీరు కార్చింది. మరికొంతసేపు ఆనందబాష్పాలు రాల్చింది. భార్యమాత్రం చిరునవ్వు మొగంతో ఏకధాగాటినేవుంది. పిల్లలుమాత్రం నాన్న—ఉత్తరం—ఏదీ—అంటూ కింకిల్లాడారు.

ఆమరునాడే పై చిరునామాకి సూరాచార్యులతల్లి కొడుక్కి కోడలి చేత, నాయనా! ఇప్పటికైనా యిల్లంటో—పెళ్ళాంబిడ్డలంటో—తల్లంటో జ్ఞాపకంవచ్చింది. నిన్ను చూడ్డానికి మాకళ్ళు కాయలుకాసిపోయినాయి. ఒక్కసారివచ్చి నాలుగురోజులుండివెళ్ళు. మేమంతానింపాదిగావున్నాం. పిల్లలు—సీభాగ్యా సెంగి పెట్టుకున్నారు. తెరువాతెలిసియుష్టం — అని వ్రాయించింది.

తర్వాత డబ్బు—బట్టలపార్సెలూ—అందింతర్వాత మళ్ళీ వ్రాయించింది. ఈఉత్తరాలు చేరుతున్నాయి యతిరాజస్వామికి. వారుత్తరాలు వీరికి—వీరుత్తరాలు వారికి చేరుతూనే వున్నాయి. ఈసమాచారమంతా గణనాథానికితప్ప ఎవ్వరికీ తెలియదు.

౫

'గురూ—వీరేశా—నీదయవల్ల చాలా దేశం చూశాను'

'నాదయేముంది—నీపూర్వపుణ్యానుకృతం"

'అలాగనద్దు'

'నీకన్న నాదగ్గిరున్న గొప్పతనమేముంది?'

'నువ్వు వెనుకటి వీరాస్వామివిగావు—ఇప్పుడో దేవుడివి'

'అదే పొరపాటు—దైవకృపప్రధానంగాని—మానవునిదయెంత'

'అలాకాదు – నాజన్మలో ఎప్పుడైనా – జగన్నాథస్వామిని చూడగలనా? కలకత్తాలో అడుగుపెట్టగలనా? కాశీవిశ్వేశ్వరుని దర్శించగలనా?'

'తొలిజన్మలో చేసినపూజ'

'అయోధ్యలోని శ్రీరామచంద్రుని దర్శనం చేయించావు— ప్రయాగలో త్రివేణీసంగమం కళ్ళబడింది. అలహాబాద్ మొదలైన పట్టణాలెన్నయినా నాకేమీ లేదే? నువ్వు నాపాలిటిదేవుడివి'

'ఇంకానువ్వు మారుత్రోవనే వున్నావు. భగవంతుడే నీకీబుద్ధి పుట్టించి నాదగ్గరకు రప్పిస్తున్నాడు'

'ఇంతటో నాజన్మ తరించింది'

'అదో పిచ్చియూహ. మనంచూసినది ఆవగింజలో అరోభాగంలేదు'

'ఒక్కమాట నీతో చెప్పడానికి భయపడుతున్నాను'

'ఏమిటా సంశయించక చెప్పు'

'నాకొక్కమారింటికి వెళ్ళి రావాలనే బుద్ధికలిగింది'

'అలాగ మతిచలించినప్పుడు వెళ్ళిపోవాలసిందే'

'మనస్సులో ఒకవిధమైన ఆశపుట్టింది'

'తప్పక యివేళే బయలుదేరు'

'నువ్వు—కాదు—మీరెక్కడికి వెడతారు'

'అదినేను చెప్పలేను—నాతో రావనాదే—నీతో రానీదే'

'ఆగ్రహంవచ్చిందా నామీద'

'ఆగ్రహంకాదు—అనుగ్రహంకాదు'

'అలా సెలవిస్తారేమి?'

'నీకు చెప్పవలసిందే చెప్పాను'

'మనస్పూర్తిగా వెళ్ళమన్నారా?'

'నీకలాంటిబుద్ధి పుట్టకనేపోవాలిగాని—నేనాపితే ఆగుతావా?'

'మీరొద్దంటే మానేస్తాను'

'అలా ఎప్పుడూనద్దన్ను'

'వెళ్ళమంటే వెడతాను'

'అదీ చెప్పను—నేను చెప్పవలసినమాట లాదిలోనే చెప్పాను'

'నాటేసి గురిగా పెట్టుకొనే యింతవఱకు తిరిగాను'

'గురితప్పినప్పుడిక లాభంలేదు'

'గురితప్పలేదు—ఏదో ఒకవిధమైన వాంఛ'

'ఆ వాంఛ కలిగితే—ఇతరుల ఆలోచన పనికిరాదు'

'అయితే బయలుదేరమంటావా?'

'నన్నా విషయంగురించి అడగొద్దు'

'నేను చిక్కులోనే పడ్డాను'

'ఏమీచిక్కులేదు'

'మిమ్మల్ని వదలాలనీ లేదు—ఇంటికి పోవాలనీవుంది'

'మనస్సుకు రెండుమార్గాలుగా తిప్పకూడదు'

'అది నిగ్రహించుకునే శక్తి కలగలేదు'

'ఇంకా కొంతకాలానికిగాని కలుగదు'

'ఎంతకాలంపడుతుందో'

'ఎవరు కాలనిర్ణయం చెయ్యగలరు—పెద్దలసహవాసంచేసి జ్ఞానార్జన చెయ్యాలి?'

'మీకన్నా పెద్దలెవ్వరునాకు'

'నేను పెద్దనని అనుకోను—మనమిద్దరం సమానులమే'

'ఎప్పటికీ కాదు'

'ఆఊహపొరపాటు'

'పొరపాటని నామనస్సు చెప్పటంలేదు'

'నీమనస్సు నీఅధీనంలో లేదు'

'కలిగిపోయినమాట వాస్తవమే'

'నీమనను తిప్పినస్త్రోవన తిరుగును"

'ఇంటికివెళ్ళిరమ్మని బోధిస్తోంది'

'మనకిల్లవేదిలేదు—హృదయమేఇల్లు

'నిజాని కంతేగాని—అది కుదుటపడటంలేదు'

'ఇంతలో కుదుటపడదు'

'అయితే నేను వెళ్ళడానికే నిశ్చయించాను'

'శుభస్యశీఘ్రం'

'శుభమో—అశుభమో—తెలిసినగదా?'

'శుభాశుభములకు భేదమెంచమజ్ఞాని'

'జ్ఞానావబోధవలనంగష్ట సాధ్యములైనవి సులభముగాం దేలి యుట సంభవమా?'

'కాదు'

'నేనిప్పుడు బండికి వెళతాను'

'అలాగే—కానియ్యి'

అని వీరాస్వామి లచ్చన్నను బండికి పంపినాడు. పూర్వకర్మఫల పక్వము కానందున నతనికింటిపై ధ్యాసకలిగింది. దానిని మరల్చఆదేవుని కూడ శక్యముగాదన నాబోటి నీచునకు తరమా?

అనుకుంటూ మెల్లగా బసకుచేరుకున్నాడు.

వీరాస్వామి లచ్చన్న లోకేమారు బయలుదేరారు. ఏమేమి యుపాయాలువన్ని తిప్పాడో గాని—చేత దిల్లిగవ్వలేకుండావచ్చిన మిత్రుణ్ణి నాల్గుమాసాల్లో అనేకక్షేత్రాలుతిప్పాడు. మహానగరాలని చూపాడు. ఏమైతేనేమి మనోనిగ్రహంలేక లచ్చన్న యింటికిపోయాడు. వీరాస్వామి తిరిగి జగన్నాథంవచ్చి — అక్కడనుండి కళింగదేశం చూసుకుంటూ శ్రీకాకూళానికి దగ్గరగావున్న శ్రీకూర్మం జేరుకున్నాడు.

అసలు స్వామినిదర్శించాను. తిరిగి మళ్లీముఖలింగక్షేత్ర ఉత్తరదేశ యాత్ర చేశామని అనుకుంటూండగా శ్రీకాకుళంలో యతిరాజస్వామనే ఒక మహానుభావు డున్నాడనివిని యతినిసేవచెయ్యాలనుండా వెళ్ళాలనే పట్టుదలతో శ్రీకాకుళం చేరి యతిరాజస్వామి దర్శనార్థంవచ్చిన ప్రజనిచూచి ఆశ్చర్యపడి నేనుకూడా వారిలో కలిసిపోయాను. అక్కడకు వెళ్ళినదగ్గిరనుండీ, ఆస్వామిని చూస్తామని, వీలైతే ఆయనకు శుశ్రూషచేసి అక్కడేవుండిపోదామని నిశ్చయించుకొని వేచియున్నాను.

మఱునాటి సాయంకాలం దర్శనానికి వచ్చినజనమంతా వెళ్ళి పోయారు. ఆసమయంలో వీరాస్వామి లోపలికివెళ్ళి స్వామికి సాష్టాంగ నమస్కారంచేసి తనఉద్దేశం తెలిపాడు.

వారిక్కూడా చాలకాలం నేస్తుండియినా యిప్పుడెవరొకరు పోల్చుకొనే పరిస్థితుల్లోలేరు. తనుసేవచేసి తరించాలని తానుకూడ వచ్చాడని వీరాస్వామి దోసిలొగ్గి తెలుపుకున్నాడు. మావద్ద సేవకు శాశ్వతంగా వుండే శిష్యుల్ని కొంతకాలం వారి ఉద్దేశ ఆత్మజిజ్ఞాసాదులు పరీక్షించిగాని అంగీకరించము కాబట్టి నీవు తాత్కాలికశిష్యకోటిలో చేరవలసిందని స్వామి సెలవిచ్చారు. అందులకంగీకరించి వీరాస్వామి యతిరాజస్వామి వద్ద శిష్యుడుగా ప్రవేశించాడు.

'దామోదరం గుడ్ మార్నింగ్'

'గుడ్ మార్నింగ్ గౌరీనాథ్'

'అంతనూ తెలుసుకోయి—గవర్నయ్యా అంటు'

'నామనస్సల్లాఒప్పుకోడంలేదు'

'దానికేంగాని ఆస్వామినిదర్శించి వచ్చావా?'

'దర్శించిరావడమేకాదు. ఆమహామహుని మాహాత్మ్యం అంతా విశదంగాతెలుసుకొచ్చాను. చెప్తున్నా విను'

అంటూ దామోదరం గవరయ్యతో ఆస్వామిపేరు యతిరాజ స్వామి. అక్కడున్న జనసందోహాన్ని చూస్తే మీరుఅవాహాతో లగిపోతుంది. అతడు కేవలము పరమాత్ముడేకాని నరుడుకాడని వేలకొలదిజనులు దర్శనానికొచ్చుకొచ్చున్నారు. నిన్నటిరోజున నేను వెళ్ళేసరికి అక్కడ పదివేలేనాజనం వున్నారు. నాకు దర్శనం ముందంటు నాకు ముందని తొక్కిసలాడుకుంటున్నారు.

'ఇంతకీ నువ్వెళ్ళిచూచి వచ్చిన ఆస్వామిమహాత్యం ఏమిటో చెబుదూ'

'మీరడుగడక్క సన్ను అనుత్సాహపరిస్తే నేచెప్పేదెట్లా?'

'లేనులే. కానియ్యి'

'నేనెలాగో జనంలోంచి తోసుకొని గంటన్నరసేపు తంటాలుపడి స్వామిసన్నిధానానికి చేరాను'

'అయితే నీజన్మతరించినట్లే'

'మీకాగ్రహంవస్తే నేచెప్పలేనుగాని అక్కడివింత సంఘటనలు చూస్తే నా కిప్పుడలాగేతోచింది'

'నీవుకూడా ఏబుషివైపోతావు కాబోలు'

'ఈవెధవసంసారలంపటంలోకంటె స్వామిసన్నిధానాన్ని ఉండగలిగితే ముక్తి—రక్తి సిద్ధించితీరుతుంది'

'రక్తిసిద్ధింపటం యథార్థం. ముక్తిమాట నేచెప్పలేను'

'స్వామి నాకు ప్రత్యేకంగా దర్శనం యివ్వకపోయినా ఆయనకి 2 గజాల దూరంలో నిలబడి ఆయన పరతత్వరూపాన్ని చూడగలిగాను'

'ఇవతలకొచ్చి రెండుకప్పులేనా కాఫీతాగావా?'

'చెప్పనివ్వండి. నేనువెళ్ళేసరికి ఒక గొప్పఉద్యోగిస్తుడికేదో చెప్తున్నాడు'

'అది వినబడలేదాయేమిటి?'

'సావధానచిత్తుడుగా అల్లంతదూరంలో చేతులుజోడించుకునిలబడిన నాకు వినబడకపోవడమేం కర్మం. ముందుగా ఆయన్నిపిలిచి ఓ మాటు మొగాడిగానాంది మూడోపెళ్ళి యెంచుకుంటావు? ఆపిల్లగతేమవుతుందనుకున్నావు అన్నాడు'

'అంతధాటీగానా?'

'దాంతో ఆయన తెల్లమొహంవేసి చిన్నగా పొరబాటుచేశానని చెంపలు వాయించుకోబోతే—'

'రెండుచేతులూ పట్టుకున్నాడు?'

'మరేంభయంలేదు. నేను చక్కబరుస్తాను. ఆమె నా సాన్నిధ్యంలో మూడహోరాత్రాలుందంటే నీయెదుటే పిల్లయిపోతుందన్నాడు'

'పిల్లవుతుందా పిల్లలతల్లవుతుందా?'

'అలాటిదూషణవాక్యాలనకండి?'

'కానియ్యి'

'ఆయన నమస్కరించి రేపుసాయంకాలం హాజరుపెడతానని వెళ్ళిపోయాడు. తర్వాత ఓపాతికేళ్ళయువతి స్వామిపాదాలదగ్గర వ్రాలి పాదవందనంచేసి ఎంతసేపటికీ తనివితీరక లేవలేదు. అవుడు స్వామి ఆమె రెండుజబ్బలూ పట్టుకొని లేవదీసి—నీభర్తవల్ల నీకేట్టిఅపకారమూ జరగదు. సంశయింపకు. కొద్దిరోజుల్లో బాగుపడుతుంది. ఇంకా తొందరగా నీకోర్కె నెరవేరాలంటే నువ్వు నావద్ద త్రిరాత్రిదీక్ష పొందాలి.

అని చెప్పగానే ఆమె తిరిగి స్వామికి సాష్టాంగపడి పదేపదే స్వామికేసిచూస్తూ వృత్తిపళ్ళెం చంకనెట్టుకొని జారిందిబయటికి—

'ఇంకా అన్నీవింతలూ విశేషాలూను'

'మరోగడియకి స్వామివారు రోజూ తమకువచ్చే జాబులు ఓ ప్రియశిష్యుడు చదువుతుంటే—ఆయన ఊకొట్టడం—వాటికి సమాధానాలు

రాయించడం జరిగేటయితేమాట. అంచేత వారిశిష్యుడొకడక్కడున్న జన మందలో ఆచావుకబురు చల్లాగా జారేసాడు'

అక్కడచేరిన జనం చెప్పుకునేమాటలువింటే మీరు తెల్ల బోతారు. ఆకానుకలు—కట్నాలూ—చదివింపులూ—చూసారంటే దంగై పోతారు. మీలాంటివారు తప్పకచూడాలి అన్నాడు దామోదరం.

'చూడక్కర్లేదోయీ—నువ్వుచెప్పిన మాహాత్మ్యంవల్లనే ఆయన యెంతమహానుభావుడో తేలింది'

'అలాయెంచుకోవలసిందే'

'అవును. అటువంటి మహానుభావుడు కాకపోతే అంతమంది జనంలో సాహసంగా తనకు సమస్కరింపవచ్చిన స్త్రీని జబ్బలట్టుకు లేవదీస్తాడా?'

'స్వామినవమానిస్తున్నారు'

'ఆపని నేను చెయ్యడంలేదుగాని ముందు కొద్దిరోజుల్లో జరగ బోతుంది. పొద్దుపోయింది పోతానింటికి'

'తమరోసారి తప్పకదయచెయ్యాలి. ఎప్పుడువెడదాం?'

'నీకోరికతప్పకుండా తీరుస్తాను—పదిరోజులుపోనియ్యి'

అంటూ గవరయ్య యింటికెళ్ళిపోయాడు దామోదరంకూడా నిజగృహాభిముఖుడయ్యాడు.

గవరయ్య పోయేమార్గమధ్యంలో స్వామివారిని సేవించివచ్చే పదిమందాడాళ్ళు అడదగిలారు. వాళ్ళుముందర— గవరయ్య వెనకాలా వెడుతున్నారు. ఆజనంలోవున్న ఆడామెఒకర్తె రెండోఆవిడితో—

'అమ్మాయమ్మా! స్వామికెక్కడా అరమరికేలేదు'

'మహానుభావుడు—అవతారపురుషుడు'

'అవతారపురుషుడు కాకపోతే చూచీచూడ్డంతోటే సంగతులన్నీ చెప్పేస్తాడా?'

'అదల్లావుంది. ఎంతెంతగొప్ప వాళ్ళొస్తున్నారాయన దగ్గిరికి'

'వారటమ్మా—ఎంతెంతడబ్బు గుమ్మరిస్తున్నారో చూశావా?'

'ముందకేం. ఇందాకావచ్చిన కోమటావిడ 20 పెద్దకాసు లిచ్చింది'

'ఎందుకో'

'ఆవిడికి సంతానంలేదుట—తనసేవలో మూడురోజులుంచుకుని మంత్రోపదేశం చేసార్ట— పదిహేనురోజులయిందిట— అప్పుడే చిన్నెలు కనుపిస్తున్నాయట'

'ఆయనసేవలో ఉండటమంటే'

'దాసిరి ఆయనకు ఫలహారం పెట్టడం—లేవగానే తాంబూలమివ్వడం— కాళ్ళుపిసగడం—ఇల్లాటివి'

'ఆసమయంలో ఇంకా ఎవరేనాభక్తులుంటారా?'

'అప్పుడితరులెవ్వరూ— శిష్యులుకూడా లోపలికెళ్ళడానికి వీల్లేదు మళ్ళా తెల్లారేదాకా'

'తెల్లవార్లు సేవచెయ్యాలన్నమాట'

'అలా మూడురోజులు'

'మామఅదలుందమ్మా—తీసిగొచ్చి చూపించాలి'

'ఎన్నేళ్ళుంటాయి'

'ఏం—ఇరవై రెండుంటాయి'

'పెద్దవయస్సువాళ్ళకి ఉపదేశం చెయ్యార్ట'

'రేపు తీసుగొస్తాను'

'ఇక్కడేవుందా'

'ఆ—ఆ అమ్మాయి మొగుడికిది నాలుగోపెళ్ళి — అరవైయేళ్ళు దాటుంటాయి. గొప్పవుద్యోగం'

'నిష్కళాభిస్తుందా అమ్మాయికి—కాని మనిషి రూపసేనా?'

'రూపసి కాకపోతే—ఉపదేశం చెయ్యరా?'

'రూపసయి ఉండాలి—యౌవ్వనంలో వుండాలి— లేకపోతే చెయ్యరు. మొన్ననో 20 ఏళ్ళపిల్ల వచ్చింది. నిన్ననో 45 ఏళ్ళావిడొచ్చింది. మీతో స్వామి మాట్లాడరు పొమ్మన్నారు శిష్యులు.

'వాళ్ళెంతో నిరుత్సాహపడి వచ్చిందార్నే పోయారు. నేనిలా వెడతానమ్మా. నేనుకూడా వెళ్ళొస్తాను'

గవరయ్య ఇదంతా ఊకడుతూ— తలపంకిస్తూ—తనయిల్లు చేరుకున్నాడు.

౬

వీరాస్వామివారి శిష్యుడై యిప్పటికి రెండుమాసాలయింది. ఆయనచర్యలన్నీ కనిపెట్టిచూస్తున్నాడు. చూడగాచూడగా అతనికి చాలా అనుమానాలు కలుగుతున్నాయి ఏదో సరిపెట్టుకుంటున్నాడు. అయితే స్వామివారికితడు ఆంతరంగిక మిత్రుడు కాకపోయినా బాగా చనువుగామాత్రం ఉన్నాడు.

ఓనాడు స్వామిఉత్తరాలు వ్రాసీయించి పోస్టులో పారెయ్యడానికి వీరాస్వామినంపాడు. అందులో ఓచిరునామా చూచేసరికి గుండె గుభేలుమంది. దాంతో అతనిఅనుమానం బలపడిపోయింది. అయినా యింకా పరీక్షించి చూస్తేనేగాని నిర్ధారణచేయలేనని ఓకంటకనిపెట్టి చూస్తున్నాడు.

జనమంతా అవ్వేళ పెందరాళే స్వామిఆజ్ఞమీద వెళ్ళిపోయారు. వీరాస్వామి స్వామిసమ్ముఖాన నిలబడిచూస్తున్నాడు. నలుగురుస్త్రీలు కట్నాలూ, కానుకలూ పట్టించుకొచ్చారు. నలుగుర్ని రాత్రికుండమన్నాడు

వారంగీకరించి స్వామిచెప్పిన ప్రకారంగా తాముండవలసిన ప్రత్యేకస్థానాలలోకి వెళ్ళిపోయారు.

స్వామి వీరాస్వామిని చూచి— నీవొచ్చి యెంతకాలమైందని అడిగితే— మూడుమాసాలు దాటిందన్నాడు. అయితే నువ్వు రోజూ ఏంపని చేస్తున్నావని తిరిగి అడగ్గా— ఏముందండి— గణనాథంగారు జెబితే అదే చేస్తున్నాను. కాని తమసేవచేసేభాగ్యం లభించలేదు——అని వీరాస్వామి అనగా——

'నాకు నువ్వేంజేస్తావు?'

'తమ సన్నిధానాన్నుండి తమకేవిధమైన శ్రమా లేకుండా చూడడం— తాముకోరించం అలసివుంటే — ఆశ్రమతీర్చడం— తమవద్దనా యింతగోష్ఠి వినతరించడం— అదేనా కోరిక'

'అయితే రేపట్నుంచి నువ్వన్నమాటమూ నావద్దేఉండి పగలు భక్తులుతెచ్చిన కానుకలందుకోడం— రాత్రి నేనుపిలిచినప్పుడుమాత్రమే నాగదిలోకివచ్చి కాళ్ళుపట్టడం— ఇదే నీవునాకు చేసేసేవ'

అని స్వామిచెప్పి యికవెళ్ళి పడుకో— నేను జపంలోకూర్చోవాలని వెళ్ళిపోయాడు.

అనంతరం వీరాస్వామి బయటికొచ్చి— నేనువచ్చి మూడుమాసాలయింది. ఈస్వామినోటంట ఒక్క—తత్వవాక్యం వినలేదు. ఎంతసేపూ కానుకలూ— కట్నాలు— పైగా స్త్రీలు రాత్రిపూట రావడం— ఇదంతా నాకెలాగోవుంది— కాలం ఇక్కడ వ్యర్థంచేశాను— సరే చూస్తాను రేపటినుంచి సన్నిధానాన్నుంటానుగదా!

అని ఆలోచిస్తూ అలాగేఉండిపోయాడు. నడిజామైనా అతడు నిద్రపోలేదు. ఈవేదాంతగోష్ఠిలో పడ్డతర్వాత - నిద్రలేదు— ఇవ్వేళ కునికిపాట్లుకూడా లేవు. అలాగేకూర్చున్నాడు.

స్వామివారు రాత్రి జపం చేసుకునే గదికి ఎదురుగా వున్న హాల్లో కూర్చున్నాడు అయితే అక్కడ రాత్రివేళ మసలడాని కొక్క గణనాథానికే అధికారంవుంది. అవ్వేళ గణనాథం ఏదో పనిమీద స్వామితో చెప్పకుండా గ్రామంలోకెళ్ళాడేమో — అతడింకా రాలేదు. అతడుండేచోటనే వీరాస్వామి కూచున్నాడు.

ఇంతలో — గణనాథం అని పిలుస్తూ స్వామి బయటకొచ్చాడు. ఆకూర్చున్నది గణనాథమేనని స్వామిఅనుకుని — దగ్గరగావచ్చి — ఇవ్వేళ వచ్చిన ఒక్కఆడదీ లొంగలేదోయి — పైగా వాళ్ళమాటలుచూస్తే మన బండారం బయలుపడేట్టుంది — అని చెవులో చెప్పాడు. ఆమాటలువిన్న వీరాస్వామి కొయ్యబారాడు. స్వామివారు పట్టంచు సేలంపంచకట్టుకొని వంటినిండా గంధంవగైరా పూసికొని — వేశ్యాగృహంలో — ఆమెకాళ్ళా వేళ్ళాపడేవిటుడువలె వున్నాడు.

అప్పుడు నేను గణనాథాన్ని కాదండి. వీరభక్తుణ్ణి. అనడంతోటే ఇక్కడెందుకున్నావు? అవతలికిపో అని అరిచి లోపలకుపోయాడు. వీరాస్వామి అక్కణ్ణుంచి కదల్లేదు. కాని కాస్తయింకా చీకటిలోకి జరిగాడు.

మరోపదిహేనునిమిషాలకి గణనాథం సీసాతో ఏదోపట్టుకొచ్చి స్వామితలుపు తట్టాడు. స్వామి తలుపుతియ్యడంతోటే యిద్దరూ లోపలికి పోయారు. వీరాస్వామికిదంతా వింతగాకనిపించింది. మొదట తాను కూర్చున్నస్థలంలోకొచ్చాడు. లోపల్నించి మాటలు వినిపిస్తున్నాయి.

'గణనాథం మనమిక్కడనుంచి పదిహేనురోజుల్లో దాటిపోవాలి'

'ఏమంతతొందరొచ్చింది?'

'ఏం పెద్దప్రమాదంకాదుగాని యివ్వేళొచ్చిన ఆడాళ్ళునలుగురూ కూడా దేవాంతకురాండ్రే'

'ఏంజరిగిందేమిటి?'

'ఒక్క వ్యవహారం సాగనివ్వలేదు. పైగా కొంచెం పెద్ద త్తుతో మాటలు చెప్పారు'

'అప్పుచేసియ్యలేకపోయారా?'

'ఏమిటో తెలివితక్కువగానే నటించారు'

'జాగ్రత్తగా వుండాలి'

'ఇంకోటి ఇవ్వాళ తెలివిమాలినపని చేశాను'

'ఏమిటది'

'మొన్న మూడుమాసాలకిందట మనదగ్గిర చేరిన వీరభద్రుడి పడవలో పుంగనూరు అన్నోడనుకొని యీసారి ఇది చెప్పాను దేవుడా'

'అతడు పాలెంనుంచి వాడు. అతనివల్ల మనకేమి భయంలేదు. కాని యిల్లాంటి అవకాశాలు ఎక్కువలు తీసికోకూడదు. ఏ తాసేపూ నేదాం తగ్గకు'

'సరే అలాయితే మనసు కుదుటబడింది—సీతామూర్తి విష్యం'

'తొందరెక్కువైపోయింది. ఇవ్వాళ కొరకడం చాలాకష్టమైంది'

'బతే— తెలివైనవాడవు కాబట్టి తెచ్చావు'

'అంతేనండి'

'గ్లాసులనిండాపొయ్యి'

'అంతా మీరేపుచ్చుకోండి. నాకొద్దు నేను—'

అనడంతోటే స్వామి గబగబా 8 గ్లాసులు సేల్చేశాడు. ఏమి హాయిగావుందోయి గణనాధం— చిన్నప్పుడు మావూళ్లోనసారే. అక్కడ నాతోటూ కూర్చుని స్నేహంగావుండేవాడు. అతడిపేరు వీరాస్వామి వాడో యించేవాడు అన్నాడుస్వామి.

'తమకిచిన్నప్పటినుంచీ అలవాటు'

'ఇంతెప్పటినుంచి'

'ఇవ్వాళ నేనూళ్ళోకిపోయాను—ఉత్తరాలేమనావచ్చాయా'

'ఆ-మా పెద్దాడు నారాయణాచార్లు-నాన్ననిచూడాలంటున్నాట్ట'

'మంచియెముకాయిం పులో ఎలావెడతాం'

'నేనైనా చూసి చాలారోజులయింది— మొన్న మామ పినడబ్బు 2 వేలతోను కొంపకొన్నారుట. బాగానేవుందిట— రేపు సిల్వరున్న 4 వేలు పంపెయ్యాలి — మిగిలినబంగారం చీర్లువగైరాలు వెళ్ళేవుడే పట్టికెడదాం'

అని చెప్పుకునేమాటలన్నీ పీరాస్వామికి వినిపించాయి కాని గందరగోళం పడుతున్నాడు—

'వినవోయి— ఆపీరాస్వామి ఓరోజున సన్నుతన్నాడు. అప్పటి నుంచీ విడిపోయాం— ఎక్కడకిపోయాడో తెలియదు'

'వాడిసంగతిప్పుడెందుకూ?'

అని చెప్పుకున్న మాటల్లో పీరాస్వామికి మతిపోయింది. సరాగా గుర్తుకాకుండావుండదు. ఇంకా సందేహమెందుకు— వీడీవేసంవేసి యెంత డబ్బార్జించాడో— ఎప్పటిదప్పుడే యింటికిపంపుతున్నాడు. ఈసంగతంతా పసికట్టిన పీరాస్వామికి— స్వామంటేవీడా— వెధవజన్మ— ఇలాంటిపనులా. ఎంతదేశద్రోహం— ఈమనంటివాళ్ళని పట్టిస్తే బాగుండునుగాని— నాకెందుకు— నాలుగురోజులు కళ్ళుమూసుకొని— ఇక్కడినుంచి పోతానని అంటూ అక్కడనుంచి బయటకుపోయాడు. ఎక్కడపడుకున్నా నిద్రపట్ట లేదు. అల్లాగే గుడ్లుతేలేసికూర్చుని తెల్లారేముందు పడుకున్నాడు. కాని పదిగంటలయినా మెలుకువరాలేదు. అప్పుడు స్వామివారిని చూడ్డాని కొచ్చిన జనుల కోలాహలానికి మెలుకువొచ్చిలేచాడు.

రాత్రి స్వామివారి దర్శనానికొచ్చిన స్త్రీలలో ఒకావిడ ఆవూళ్ళో పెద్దఉద్యోగస్థుడైన ఒకనాయుడుగారికూతురు. వయస్సు యిరవై దాటుంటాయి. చాలాఅందగత్తె. ఆమెకి సంతానంలేదు. ఇంటి దగ్గర తల్లితో చెప్పి యిరుగుపొరుగువాళ్ళు— స్వామిని దర్శించి సంతాన భిక్ష వేడుదామని ముగాళ్ళని బుట్టలో పెట్టివస్తూండే తనుకూడావచ్చిందట.

స్వామి ఏదో బోధిస్తాడో – కాడో – తనకు యిస్తాడనుకుంది కాని గదిలోకి తీసికెళ్ళి బలవంతం చేస్తాడనుకోలేదు. తక్కిన ఆడవాళ్ళు బొత్తిగా చదువుకోనివాళ్ళు. ఈఅమ్మాయి బాగా చదువుకుంది. లోకజ్ఞానమూ వుంది. రాత్రి స్వామిని వదిలించుకోవడం బ్రహ్మాండమైంది. తెల్లారకుండా యింటికొచ్చేసిం దొంగరిగా.

ఇంటికొచ్చాక తనలోనే తప్పు ఏంజరిగిందని ప్రశ్నించింది. అమ్మా ప్రపంచమంతా మోసంతో నిండివుంది. దగాతో నిమ్మకుపోయివుంది. కపటప్రపంచం– ఆస్వామిని– ఆజనాన్ని– చూసి– నేనూ నాతో వచ్చిన వాళ్ళూకూడా మోసపోయాము.

అదేమిటమ్మా! అలాంటావు నేనూచూశానుగదా! ఆజనసమ్మర్దం– ఆకానుకలు– ఆప్రభావం– ఆమాహాత్మ్యం– అంది.

నానోటమ్మాట రానీయకమ్మా– ఆస్వామిచేసేద్రోహం – ఆడది నోటంట చెప్పడానికూడా అసహ్యంగావుంటుంది.

అంత దుర్మార్గుడా!

ఆహా! మహామోసం—ప్రజలకళ్ళల్లో దుమ్ముకొట్టి—వేలాడిస్తున్నాడు. వాడు నిజంగా యతిగాడు.

ఏంజరిగిందో చెప్పుతల్లీ!

నువ్వు నొక్కడుగుతూంటే చెప్పకుండావుండగలనా? చెపుతాను.

నేను వేలాదిజనంవెళ్ళి విరగబడుతున్నారని – మహానుభావుడని– పరమేశ్వరుడని–అవతారపురుషుడని– లోకులు చెప్పుకునేమాటలు— ప్రతాపాలువిని– ఆసంతోషం చూసి– వేలాదిజనులు పొందేదాన్లో అవగింజంతభాగం మనకుండకపోతుందా అని ఆశపడి నెమ్మదిగా యిల్లుకదలిందాన్ని –నామతిచెడిపోయి – తోటివాళ్ళు వెడుతున్నారుగదా అని సిద్ధపడ్డాను.

నాతోవచ్చినవాళ్ళు చెప్పేమాటలు–నా ఆశాలతకి తీగల్ని పెట్టి పెంచాయి– ఆడవాళ్ళతోగదా వెడుతున్నాం– అనేధీమాతో బయలు

చేరాను. ఫలాలు—పుష్పాలు— దక్షిణతాంబూలాలు పుచ్చుకున్నాను. అనుర్మార్గుడి మోసపుదేవాలయంలో ప్రవేశించాం. మేము వెళ్ళేసరికి శిష్యుడితో మాట్లాడుతున్నాడు. మమ్మల్ని చూడగానే అతగాణ్ణి సాగనంపేసి మమ్మల్నాహ్వానించి— మా వందనాలందుకుని— కానుకలు వొళ్ళో వేసుకొని _ మీరాగదిలో కెళ్ళి కూచోండన్నాడు — ఆదండాలుని ఆజ్ఞ భగవదాజ్ఞగా భావించి— ఆగదిలో కూచున్నాము.

అతడు లోపలికెళ్ళి రెండుగంటలు పోయింతర్వాత — ఆగదిలో వున్న ఆడంగుల్ని పెద్దవాళ్ళనిముందు — చిన్నవాళ్ళని తర్వాత ఒక్కొక్కర్నే రమ్మనమని కబురంపాడు. ముందెదరింటావిడ వెళ్ళింది. మరో అరగంటకి మాపక్క మేడావిడ వెళ్ళింది— ఇంకో అరగంటకి మా ఆఫీసులో హెడ్ గుమస్తాగారిభార్య వెళ్ళింది. వెళ్ళేవరూ తిరిగి రాలేదు. మరో అరగంటకి నాకు కబురొచ్చింది— ముందు వెళ్ళిన ముగ్గురూ ఏమయ్యారా అని ఆలోచిస్తూ నేను నింపాదిగా ఆకిరాతకుడున్న గదిగుమ్మాదగ్గరకెళ్ళాను. అక్కడాక్కడేవున్నాడు. లోనికిరమ్మన్నాడు. నింపాదిగా లోపలికి అడుగువేశాను.

ఆగదిలో అలంకారాలూ— ఆపందిరిపట్టెమంచమూ— పరుపూ బాలీసులు చూచేసరికి నాఒళ్ళు కంపరమెత్తింది. ఆమనిషి యతిగాకాకుండా ఓరాజపుత్రుడిలాగా— పట్టుపీతాంబరంకట్టాడు— గంధంపూసాడు - పూలదండలు మెడనిండావేశాడు— గదినిండా వెండిసామానులు— ఫలహారాలు-పూలజంగిల్లు—ఇవన్నీ వున్నాయి. ఇలావచ్చి కూర్చోమన్నాడు తనుకూచున్న పక్కకుర్చీలో. ఇలా కిందకూర్చుంటానన్నాను వల్లకాదన్నాడు. నాకనుమానంపుట్టి అలాగేనిలబడి— నాతో వచ్చినవారేమైనారనడిగాను. వారికి మంత్రోపదేశంచేసి—జపంచెయ్యడంకోసం పక్కగదిలో కూచోబెట్టాను. నువ్వుకూడా మంత్రోపదేశంపొందాలి—దానికి ముందుగా సువ్వాసనగంధం వంటికిపూసుకొని—అత్తరూ పన్నీరూ సెంట్లూ

బట్టలకి వులువుకొని—ఆమంచంమీద పడుకో-అపుడునేను మంత్రోపదేశంచేస్తే దాన్నుచ్చరిస్తూ జపం యిద్దరంకలసి చెయ్యాలన్నాడు.

నాకంతా అర్థమైపోయింది. ఒళ్లుమండిపోయింది—కాళ్లు వణుకుతున్నాయి- కోపంయెక్కువౌతోంది—ఎక్కడేనా మంచంమీద మంత్రోపదేశంచేస్తారా! సంతానం కోరివచ్చినవాళ్ళకే యిలాచేస్తాను. లే తొందరగాఅని చెయ్యిపట్టుకుని- లాగబోయాడు నేను కదల్లేదు- బయటకి వెళ్ళిపోదామని వెనక్కి ఓఅడుగేశాను— ఆపీనుగులేచి గదిలోపల గడియవేశాడు- నాకళ్ళు చీకట్లుకమ్ముతున్నాయి — నాబుద్ధి తిరిగిపోతోంది. నాకేంతోచడంలేదు. కాని ధైర్యందెక్కబట్టి- తలుపుతియ్యండి అన్నాను.

నాదగ్గిరికివచ్చినవాళ్ళు వ్యర్థంగాపోవ్వడం నాకప్రతిష్ఠ. తొందరగా మంచమెక్కన్నాడు. నేనులకలేదు—పలకలేదు—ఆమోసగాడు తటాలున లేచి నానడుంచుట్టూ చేతులేసి కౌగలించుకోబోయాడు. ఒక్కతోపుతోశాను. వెనక్కిపడ్డాడు- గబగబా తలుపుతెరిచి బయటపడ్డాను. కాని అన్నితలుపులు బిగించున్నాయి. నేనున్ననడవకు దగ్గిరగావున్నగదిలో మాట్లాడేచప్పుడు వినిపించింది. నాఅవస్థకంతులేదు. ఆతలుపూమూసేవుంది- తలుపుమీద కొట్టాను. లోపల్నించి తలుపు తెరవబడింది. చూస్తినిగదా నాతోవచ్చినవాళ్ళు ముగ్గురూ అందులోవున్నారు. ఒకళ్ళనొకళ్ళు కౌగలించుకొని ఏడ్చాం. ఇంటికిపోవడం యెలాగయినాసరే జామున తెల్లారేపోదాము అని నిశ్చయించుకుని ఆదుర్మార్గునిచర్యలు తలుచుకుంటూ దవడలువాయించుకొని మమ్మల్ని మేంతిట్టుకుని కుద్దులేనుకూర్చున్నాం. తెల్లతెల్లారేముందు గుండెలుచేతబుచ్చుకొని యింటికొచ్చాం. ఆదుర్మార్గుడిలా ఎంతమందిని బలాత్కారిస్తున్నాడో!

అని కూతురుచెప్పింది విని ఆతల్లి ప్రపంచ ఇల్లాఅయిపోయింది లోకంకళ్ళల్లో దుమ్ముకొట్టి యిలాకపటనాటకం ఆడే ఆకిరాతుకణ్ని వదలకూడదు.

అంటూ బుగ్గలునొక్కుకొంది. మీబాబయ్యతో చెప్పి వాడి బాజాకట్టిస్తానని మేడమీదకెళ్ళి సంగతంతా చెప్పింది. అప్పుడక్కడేవున్న గౌరీనాథ్ సంగతంతావిన్నాడు. ముక్కుమీద వేలేసుకున్నాడు—తనపై యధికారి తానూ నగాట్లాముకని వెంటనే యతిరాజస్వామున్న స్థలానికి కూతురితోసహా వచ్చాడు. కూడా చాలమంది ఉద్యోగస్తులున్నారు. లోపల చొరబడ్డారందరూను. స్వామింకా లేవలేదు. ఆగందరగోళం గణనాధం విని బయటకొచ్చాడు. స్వామి జపంలోవున్నాడని చెప్పాడు. నువ్వుముందుగా యివతలికితప్పుకోమని స్వామి గదితలుపులు తీయించారు. లేవకొట్టారు. బయటకి తీసుకొచ్చి ఆగదిలోవున్న సామానంతా బయట పడేశారు. అందులో స్వామికి యింటిదగ్గిర్నించొచ్చిన ఉత్తరాలూ—మణియార్డర్లు—ఇన్స్యూర్డుకట్టిన రసీదులూ—వెండిసామాను—టాయిలెట్టు సామగ్రి—యివన్నీ చిందరవందరచేశారు.

ఎల్లాపాకిపోయిందో యీసంగతి ఊరంతా పదినిమిషాల్లో పాకేసింది. జనంతండోపతండాలుగా వస్తున్నారు దామోదరానికూడా తెలిసి అక్కడకువచ్చాడు. స్వామి నేరంచేసినవాడిలాగా తలొంచుకుని నిలబడ్డాడు. ముఖం పైకెత్తడంలేదు—అప్పుడాయుద్యోగస్థుడు—నివాస మెచ్చుట. నువ్వు నిన్నరాత్రి యీమెను బలాత్కరించావాలేదా? ఇల్లా వేషంవేసి డబ్బు ఎన్నాళ్ళుగడిస్తావు అని దవడలు వాయించాడు తప్పు చేశాను కాపాడండని రెండుకాళ్ళూ పట్టుకున్నాడు స్వామి.

దామోదరాన్నిచూచి గౌరీనాథ్ విన్నావటోయి స్వామివారి మహాత్మ్యం. కన్నావటోయి స్వామికిజరిగేఉత్సవం—

దారుణంగా పొగిడేశావు. నేనప్పుడే చెప్పాను. ప్రపంచమంతా ఇంతే—అంటూ తన యజమాని ఆజ్ఞకై వేచియున్నాడు.

ఆ యజమాని వీళ్ళనిప్పుడే మళ్ళీ యెత్తించెయ్యాలి అని నవ్వు చేసిన తప్పుకి తలతెరిగినా పాపంలేదు కాని దయదలచి లేవగొడుతున్నాను.

అంటూ సామానులన్నీ మూటలుకట్ట ఆజ్ఞ చేసాడు. జనం రోజూకంటె అక్కడెక్కువగా వున్నారు. అందులో కొందరు మామూలుగా స్వామిదర్శనానికివచ్చినవాళ్ళు. మరికొందరు ఈ వార్తవిని వచ్చారు. వీరాస్వామికూడా అక్కడేవున్నాడు. అతిగాడిపక్కనే గవ రయ్య— అతనికిదగ్గరినాగా దామోదరం పలబడున్నారు.

వీరాస్వామి అప్పుడు యతిరాజస్వామి సగానికిచాల్లే అని గురి తించాడు అతడిపక్కనే నుంచున్న దామోదరం అధోలోకంలోకి కుంగి పోయాడు. గౌరీనాథ్ దిగాలుపడిపోయిన దామోదరాన్ని భుజాలు తట్టుతూ—ఇప్పటికైనా తెలుసుకో—ఇటువంటివాళ్ళంతా మోసగాళ్ళేనని.

అనడంతోటే దామోదరం నువ్వే నిగ్గావ్ గవరయ్యా అన్నాడు. వీరాస్వామిమాటలో మాటకలిపి బాబయ్యా! ఈ జ్ఞంజేసినా పాపంలేదు. వర్ణానిక్కంపాలి—మావూరే. చిన్నప్పుడు బండబాయుల్లాతిరిగేవాడు. తాగేవాడు. కూళ్ళకదేశాలమ్మటబడి యీవేషంవేసి బాగాగడించి యింటికి పంపాడు—

అంటే నువ్వాసనాలుబట్టావా అన్నాడు దామోదరం. నేనేదో మళ్ళోయి దేశాలంటూ తిరుగుతూ స్వామిపరోవున్నారంటో పెద్దప్రభగా వుంటే యిక్కడికొచ్చి మూడుమాసాలనుంచి యిక్కడుండి కనిపెడు తున్నాను. బాగాపన్నాడిక్కడవల, దోచేసాడు. రోజులుగడ్డాయన్నాడు.

అలాపదవోయి పలకరిద్దాం అని గౌరీనాథ్ వీరాస్వామిని యతి రాజుదగ్గరికి తీసికెళ్ళి ఇతనెవరోయెరుగుదువా అండిగితే నూట్లాడుతూ తలకాయ వంచేసుకున్నాడు.

ఆ అధికారి వెంటనే బిచాణాఅంతాకట్టించి అక్కడుండే జనాన్నంతటినీ పక్కలకినెట్టించి తెలివితక్కువొచ్చి బుద్ధిగడ్డితిని యిలాంటివని చేసానని యేడుస్తున్నాడు. మీారెవ్వరూ వీడిజోలికిపోకండని చెప్పాడు.

'ఆగుంపులోంచి ఒకడు ఎంతమందాడాళ్ళని చెరిపాడు పుండాకోరు' అన్నాడు.

'ఎంతడబ్బు దోచేసాడు దొంగముండాకొడుకన్నాడు మరోడు'

'ఏవైతేనేమి దెబ్బల్దినకండా దాటిపోతున్నాడన్నాడింకొకడు'

ఈవిధంగా ఎవరికితోచినట్టు వాళ్ళు తిట్టడంమొదలెట్టారు. తల వంచుకొని నడివీధిలోనడుస్తున్నాడు. మొహంమీాద ఉమ్మేయ్యనివాళ్ళు లేరు. మనిషిజన్మెత్తినవాడికా పరాభవంచాలదూ!

'ఏంబతుకుబతికాడా?—ఏంవెలుగువెలిగాడ్రా'

అంటూ జనంవెంట బడ్డారు. పువ్వులమ్మినచోటే కట్టెలమ్మ వలసిన గతిపట్టినవాడిలా ఐంది ఆచార్లుబతుకు—

అలాంటిసమయంలో తప్పంతా పాడుముండాపత్రికదే. విరగబడి పోయారు. వీడు యతిరాజుకాడు—

—● రతిరాజు ●—

రాబోవు నవలలు

శ్రీ మానాపురం వారివి

1. ప్రేమ హృదయం
2. భర్తలేని భార్య
3. భ్రమ
4. నైట్ షికార్
5. హానీమూన్

వలయువారు:—

పి. వి. రామయ్య సన్స్, రాజమండ్రి.

రాజహంస ప్రెస్, రాజమండ్రి.